Reg. No. M. 4479.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 2-8-42 * No. 9

కి15 కొరకి

ఆదివారము

"స్వతంత్రులమైతే యీ యుద్ధంలో ప్రాముఖ్యాన్ని వహించి ఉందుము: ఈ అవకాశం లేకపోయిందని సిగ్గుగావుంది"



తుదివరకు పోరాడెదము

క్రిప్సు అమెరీలకు నెహ్రూ జవాబు

ఈ సమయంలో తాటస్థ్యము ఆత్మవినాశకరము

అలహాబాదు, ఆగస్టు 1:—

భారతదేశ సమస్యనుగూర్చి ఇండియా కార్యదర్శి యగు అమెరీగారును, బ్రిటిషు మంత్రియగు క్రిప్సుగారును ఇటీవల చేసిన వ్యాఖ్యానముల కన్నింటికి ప్రత్యుత్తరముగా నేడు తిలకు నిర్వాణ సంస్మరణకని పండర్భ మున అలహాబాదులో ఉపన్యసించుచు పండిట్ జవహర్‌లాలు నెహ్రూగారు చెప్పిరి:—

పోరాటం – నిత్యపోరాటం సాగుతూనే ఉంటుంది. అమెరీగారికి, క్రిప్సుగారికి నేను చెప్పగల సమాధానమిదియే. భారతజాతి తన ఆత్మగౌరవమును సంపాదించుట ఒకరితో వైరములాడవలసిన విషయము కాదు. బ్రిటనుదేశం చిక్కులపాలు కానున్నవని నేను చిరకాలము క్రిందటనే గ్రహించితిని గనుక వీరితో ఒకవిధముగా ఇండియాతో వ్యవహార సరిష్కారము జరుగవలెనని నేను కొన్ని సంవత్సరముల నుండియు కోరుచుంటిని. ఈవిషయము తలచుకుంటే నాకు దుఃఖము ఆగ్రహము పొంగి పొరలి వచ్చుచున్నది. బ్రిటిష్‌వారు కూడా కష్టనష్టాలు అపజయిస్తున్నారు. బ్రిటిష్‌వారితో కలిసి భారతీయులుకూడా సమానస్వతంత్రులై ఒక్కొక్క అడుగు ముందుకు నడవవలెనని నాదేశము విషయములో నేను కోరితిని కాని క్రిప్సుగారున్నూ, అమెరీగారున్నూ చేసిన ప్రకటనలవల్ల ఏమని భావించవలెను?

సభ్యమగు నిర్ణయము

కాంగ్రెసు నిర్ణయము చాలాసభ్యమైనదని నా బుద్ధికి స్పష్టంగా గోచరించుచున్నది. నేను యీ మాట వర్కింగుకమిటీ సభ్యతాధికార ప్రమాణంతో ధైర్యంగా చెప్పగలను. మన ఉత్తరగతి మనకర్తవ్యం మాకు కండ్లకు కట్టినట్లుగా కన్పించుచున్నది. భీకరమైన తుపానుగాలిలో నట్టనడిసముద్రంలో దుముకుటవంటిది. నేనీపని ఆత్మస్థైర్యంతో చేయగలను. మీరు కూడా నాతోరండి అని ఆహ్వానిస్తున్నాను ప్రపంచ మంతయును మహాసంక్షోభంలో ఉంది. ప్రపంచమారుతము వీచుచున్నది. ఈ తుపానుగాలిని తప్పించుకొని పారిపోవుటకు వీలులేదు. అది మనలను వెంటాడగలదు.

జపానుకు సహాయంచేయ ఉద్దేశంలేదు

జపానుకు సహాయంచేయవలెననే ఉద్దేశం గాని మైనాకు హానిచేయవలెననే ఉద్దేశంగాని లేదు. మనము యీ ఉద్యమంలో గెల్చిన యెడల, మానవస్వాతంత్ర్యరక్షణకొరకున్నూ, ప్రజాస్వామ్య రక్షణకొరకున్నూ, మనకుగల బ్రహ్మాండమైన ఆధ్యాత్మిక శక్తిలోకసంగ్రహార్థమై వినియోగింప గల్గుదుము. మనము ఈ ఉద్యమములో పరాజితులమైన యెడల బ్రిటిషువారు జపానును తమశత్రువుకి కొలది ఎదిరించి పోరాడగల్గుదురు.

అంత్యనిర్ణయము అఖిల భారత కాంగ్రెసు కమిటీవారే చేయగలరు. గాంధీగారి కమిటీ చేసిన తీర్మానము చాలా సవ్యమైనది గనుక, బహుశా అ. భా. కాం. కమిటీవారు వర్కింగుకమిటీ తీర్మానమును త్రోసిపుచ్చరు అ. భా. కాం. కమిటీకంటె పెద్దదైన ఏకాంగ్రెసువర్గముండలియైనప్పటికీ, ఆ తీర్మానాభిప్రాయమునకే రాగలదు. కాని మొట్టమొదట మెల్లగా ఉద్యమమెల్లు ఉపక్రమింపబడునో నాకు తెలియదు.

విద్యార్థులకు ఉద్బోధ

విద్యార్థులు యీ ఉద్యమములో చేరవలెను. విద్యార్థులు ఉద్యమంలోచేరి ఏమి చేయవలెననే విషయం సందర్భపరిస్థితులను బట్టి నిరూపింపబడుచుండును.

బేరమాడవలసినది కాదు

భారతదేశ స్వాతంత్ర్య విషయంలో యూసాయి ముచ్చెవలాంటివి ఇస్తామనటకు వీలులేదు. అది చాలా ప్రధానమైన ప్రాతిపదిక విషయం. "భారతదేశం విడిచిపొండి" అని గాంధిజీ ప్రారంభించిన మహామంత్రము భావమునుకూడా చెల్లడించుచున్నది. ఈ ఉపద్రవకర సమయంలో స్తబ్ధముగా కూర్చుండుట కేవలం ఆత్మవినాశకరం. మనము శత్రువును ఎదిరించగలశక్తి పూర్తిగా మనలో నశిస్తుంది. అది మనలను నిర్వీర్యులనుగా చేయగలదు. ఇప్పుడు మనం ప్రారంభించే యీ ఉద్యమం, మన దేశస్వాతంత్ర్యకాంక్షవల్ల మాత్రమే సాగించుటలేదు. మన శత్రువు ధిక్కారశక్తిని కాపాడుకొనుటకున్నూ, మనలను మనము రక్షించుకొనుటకొరకున్నూ, యుద్ధసంకల్పమువలే నూతన జీవకళ కల్పించుట కొరకున్నూ, చైనాకు, రష్యాకు సహాయార్థంగా పోరాడ గల్గుటకున్నూ, ఈ ఉద్యమమును సాగించుట మనకు అత్యంతావశ్యకరము.

జపానుతో పోరాడేవిధ మేమిటి?

మీరు జపానుతో ఏ విధంగా పోరాడెదరని ప్రశ్నింపగా నెహ్రూగారిట్లు చెప్పిరి మనకు సాధ్యమైన సకలవిధముల పోరాడగలము. ఆయుధములతోను, అహింసాత్మకంగాను పోరాడగలము. ఈయుద్ధమును ప్రజాసమరముగా చేసెదము. ప్రజలనందరిని సైన్యంగా సిద్ధపరచెదము. మన భ్రష్టత్వరీలను విస్తరింపజేసి మనఉత్పత్తిని ఎక్కువజేస్తాం. చైనాప్రజలు, రష్యాప్రజలూ యుద్ధం చేయుచున్నట్లుగానే మనముకూడా యుద్ధం చేస్తాము. శత్రువును ఎదిరించి పోరాడుటకు ఎంతో త్యాగముచేసినా చాలదు."

భారతదేశంగూర్చి ప్రార్థనలు సలుపవలెను

బ్రిటను వ్రజలకు కాంటరుబరి అర్చిబిషపు ఉద్బోధ

లండను, ఆగస్టు 1:—

ఇండియాను గురించి కాంటరుబరీ ఆర్చి బిషపుచేసిన లేఖ నేడు లండను పైత్సు పత్రికలో ప్రకటించబడెను. దీనిలో యీలాగు వ్రాయబడెను.

"ఈనెల 7వ తేదీని బొంబాయిలో భారత కాంగ్రెసు సంఘసభ జరుగుతుంది. ఆసభలో మిక్కిలి ముఖ్యమైన వార్ధాతీర్మానమునుగురించి చర్చ జరుగుతుంది. ఆసభలో యీతీర్మానము స్థిరపరచబడినయడల ఇండియాలో అత్యధికసంఖ్యాకులైన ప్రజలకున్నూ, బ్రిటనుదేశీయులకున్నూ గల సంబంధములలో గొప్పమార్పు కలుగుతుంది. ఈవిషయమును బ్రిటను దేశీయులతో మిక్కిలి హెచ్చుమంది సరిగా తెలుసుకొన్నట్లు కనపడదు. ఇప్పుడు బ్రిటను దొరతనమువారు కొత్తరాజకీయయుక్తిపన్నుట ముఖ్యకర్తవ్యము కాదు. వారిస్వభావము మారవలెను. వారు పారమార్థిక దృక్పథమునుంచి ప్రయత్నించవలెను అని బ్రిటనులో చాలామంది అభిప్రాయపడుతున్నారు. క్లిష్టియను మతేతరులకు చేసినవారందరు తాము నిత్యము భగవత్ప్రార్థనను చేసేటప్పుడు భారతదేశము మనము గ్రహించుమనికూడా భగవంతుని ప్రార్థిస్తూ వుండవలెనని నేను కోరుతున్నాను."

విద్యార్థులకు బీహారునాయకుల ఉద్బోధ

పాట్నా, ఆగస్టు 1:—

నిన్నసాయంకాలము పాట్నాలో విద్యార్థులబహిరంగసభ జరిగింది. ఆసభలో బీహారు కాంగ్రెసునాయకులైన బీహారు మాజీ కాంగ్రెసు ప్రధానమంత్రి శ్రీ కృష్ణసింహ, ఆర్థికమంత్రి అనుగ్రహనారాయణసింహ, రాష్ట్రీయ కాంగ్రెసుసంఘము ప్రధాన కార్యదర్శి సత్యనారాయణసింహ, జగత్‌నారాయణలాలుగార్లు మొదలైనవారు మాట్లాడారు. గాంధిమహాత్ముడు మళ్లీ సత్యాగ్రహమును ప్రారంభించిన యడల విద్యార్థులుకూడా దీనిలో పాల్గొనవలెనని వీరు ఉద్బోధించిరి..

అధికారం ప్రజలపరం కావలెను

ఏపార్టీకి అధికారం సంక్రమించినను కాంగ్రెసుకు సంతోషమే

సర్దారు పటేలు ప్రకటన

సూరతు, ఆగస్టు 2:—

ఈవాళ సూరతులో బహిరంగసభలో ప్రభుత్వాధికారమును ఉపన్యసిస్తూ సర్దారు వల్లభాయిపటేలుగారు కీలారు చెప్పారు.

"బ్రిటనుదొరతనమువారు తమఅధికారాలు ఇండియాలో యేపార్టీకి వశపరచినాసరే కాంగ్రెసుకు సంతోషమే ముస్లింలీగుకు వశపరచినాసరే మరి ఏ ఇతరపార్టీకి వశపరచినా సరే కాంగ్రెసువారంగీకరిస్తారు తక్షణమే కాంగ్రెసు నుర్దు చేస్తారు.



అటుపైని కాంగ్రెసు సంఘాపని చెయ్యకుండా వుండుటకు కాంగ్రెసువారు మనఃపూర్వకముగా అంగీకరిస్తారు యుద్ధసమయములో దొరతనమునకు యిబ్బంది కలిగించ మని కాంగ్రెసువారిచ్చిన వాగ్దానము నిప్పుడు వారు భంగపరచడానికి సిద్ధపడుతున్నారని కొందరన్నారు. దీనికి బ్రిటను దొరతనమువారే బాధ్యులు. ఈసారి యుద్ధము ప్రారంభమై మూడేళ్లయినా వారు యిప్పటికీ యిండియాకు స్వాతంత్ర్యము నియ్యలేదు. ఇంతకాలము వరకు కాంగ్రెసువారు వోరిమినిపూనారు. ఇప్పుడు శత్రువులు యిండియాలో ప్రవేశించుటకు సిద్ధముగావున్నారు. కాంగ్రెసువారిటుపైని పోరిమిని పూనజాలరు.

ఇండియాకుస్వాతంత్ర్యముకలిగితేగాని భారతీయులు యిండియాను రక్షించజాలరు. కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించుట వల్ల దేశములో అరాజకస్థితి దోపిడీలు దానికి బ్రిటనుదొరతనమువారే బాధ్యులవుతారు. 1919 మొదలు జరిగిన సత్యాగ్రహములలో అవలంబించబడిన పద్ధతులన్నీ కూడా యీసారి అవలంబించబడును.

7-వ తేది ఎట్టి అల్లరులు జరుగవు

వదంతులగూర్చి రాజగోపాలాచారిగారి ప్రకటన

మదరాసు, ఆగస్టు 1:—

ఈ నెల 7వ తేదీ సమ్మెగట్టు జరుగుతుందని, లూటీలు జరుగునని మదరాసులో వదంతులు నున్నాయి. కొందరు పట్టువుని ఎక్కువగా కొని దాచుకుంటున్నారుకూడాను. 7వ తేదీన బొంబాయిలో కాంగ్రెసుసభ జరిగి ప్రస్తుత రాజకీయస్థితిని చర్చిస్తుంది. అంతకుమించి ఏమి జరుగదు. మదరాసులో గాని, యింకెక్కడా గాని కొట్లాటలు, లూటీలు జరుగవని ప్రజలు ధైర్యంగా నుండవచ్చును. అని సి. రాజగోపాలాచారిగారు ప్రకటించుచున్నారు.

బ్రిటను కొత్తసూచనలు గావింపవలెను

క్రిప్సుసూచనలే ఖాయ్‌మైన వని చెప్పకూడదు

ప్రభుత్వమునకు డెయిలీ హెరాల్డు సూచన

లండను, ఆగస్టు 1:—

ఇండియా స్వాతంత్ర్యము విషయములో బ్రిటను దొరతనమువారు కొత్తసూచనలను చేయవలసిన ఆవశ్యకతను గురించి నేటి డెయిలీహెరాల్డుపత్రిక సంపాదకీయవ్యాసములో యీలాగు వ్రాయబడెను.

"క్రిప్సుగారిసూచనలకు అంగీకరిస్తే అంగీకరించండి; లేకపోతే పొండి" అనే కారాకిండి పద్ధతిని యీ సమయములో బ్రిటను దొరతనమువారు పరిహరించగూడదు. దీనివల్ల కార్యసాఫల్యము కలగదు. కాంగ్రెసు నాయకులు చేస్తున్న ప్రకటనలవల్ల యిదివరకే యిండియాలో ప్రజలలో ధిక్కార మచాలా అధికమయింది. వార్ధా తీర్మానమును బొంబాయిలో యిప్పుడు భారత కాంగ్రెసు సంఘమువారు స్థిరపరచేయడల ప్రజలలో ఖంగారు యింకా చాలా అధికమవుతుంది. ఇపుడు అమెరికాగారు హార్డ్ మెంటుసభలో చేసిన ప్రకటనవే దొరతనమువారు పట్టుకొని పాకులాడనూడదు. ఈ సమస్యసరిగా పరిష్కారమగుటకు తగినపద్ధతిని బ్రిటిషు రాజకీయనాయకులు వెంటనే సూచించవలెను. దానికి గల అవకాశములు చాలా తగ్గిపోయినాయి. కాని యిన్ని ఇంకా మిగిలివున్నాయి. భారతనాయకులతో రాయబారములను జరుపుటలో క్రిప్సుగారు చాలా పొరబాటులను చేశారని దొరతనమువారం గీకరించక తప్పదు. క్రిప్సుగారు చేసిన సూచనలను బ్రిటను దొరతనమువారు మార్చుటకు వీలులేదనే అభిప్రాయము భారతీయులకు కలిగేలాగు క్రిప్సుగారు మొదలైనవారు ప్రకటనలను చేశారు ఇది మిక్కిలి గొప్ప పొరబాటు. ఇటువైపైని స్వేచ్ఛగా రాయబారములు జరుపుటకు వీలులేదు. ప్రజాప్రభుత్వమును గురించి చర్చించుట కష్టమే వీలులేదు అన్న అభిప్రాయమిప్పుడు భారత నాయకులకు కలిగింది. ఇది వింటేనే తొలగిపోవలెను. గనక దొరతనమువారు మళ్లీ కొత్త సూచనలను చెయ్యవలెను. ఈలాగుచేస్తే బ్రిటను దొరతనమువారి శ్రేయిస్కరమైన నష్టమునకలుగదు. ఈ చర్చలలో బ్రిటను దొరతనమువారికి గల యిబ్బందులు మిత్రమండలి దేశాలవారి కంటకి బాగా తెలిసేపున్నాయి.

భారతదేశంలో జాతీయ ప్రభుత్వం ఏర్పడవలెను

అమెరికా కార్మికసంఘం తీర్మానం

న్యూయార్కు, ఆగస్టు 2:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలో పరిశ్రామిక సంఘముల కాంగ్రెసు మారిటైము యూనియనుల సేవనలుకాన్సిలువారి సభలో యీలాగున ఒక తీర్మానము చేయబడెను.

"అమెరికాలో పరిశ్రామిక సంఘముల కాంగ్రెసువారున్నూ, కార్మిక ఫెడరేషను వారున్నూ ఇండియాలో భారత ప్రభుత్వయూనియను కాంగ్రెసుతో కలసి పనిచేయుటకు తగిన సంబంధమును యేర్పరచవలెను.

బ్రిటిషుఇండియాలో వెంటనే శాంతిక ప్రజాప్రభుత్వ మేర్పడవలెను. ఇండియాలో అన్నిపార్టీల ప్రతినిధులున్నూ యీ ప్రభుత్వ సంఘములో వుండవలెను. ఇప్పుడు శత్రుదేశాలకు మిత్రమండలి దేశాలకు జరుగుతూవున్న యీ యుద్ధమును ప్రజల యుద్ధమే. దీనిలో భారతీయులంతటా కూడా చేరవలెను. ఇండియాలో వెంటనే ప్రజాప్రతినిధులతో కూడిన ప్రభుత్వసంఘము యేర్పడితేగాని భారతీయులందరు యుద్ధములో మనఃపూర్వకముగా సహాయంచెయ్యరు గనుక వీరికి కూడా వుండవలెను." అని అమెరికా కార్మికసంఘం తీర్మానం.

గ్రేటుబ్రిటను, అమెరికాలు తీర్మానానికి అపార్థం తీసినవి

వర్కింగుకమిటీ తీర్మాన విమర్శకు గాంధిమహాత్ముని ప్రత్యుత్తరము

కాంగ్రెసు ఉద్యమనిర్వహణంలో యేమాత్రం వెనుదీయదు

అహమ్మదాబాదు, ఆగస్టు 2:—

"సార్వజనిక సత్యాగ్రహోద్యమాన్ని ఉద్దేశించి వర్కింగుకమిటీ చేసిన తీర్మానంమీద గ్రేటుబ్రిటను, అమెరికాలు యెంత ఆగ్రహమును కురిపించినను, కాంగ్రెసును అన్యాపదేశంగాను, బహిరంగంగాను యెంత బెదిరించినను కాంగ్రెసు ఉద్దేశించిన కార్యమునుండి యేమాత్రమును వెనుదీయదు. ఇంతవరకు కాంగ్రెసు ప్రకిఘటనలతోను, అణచివేయు ప్రయత్నములతోను వృద్ధిగాంచెను. ఈసారిగూడ యింకోవిధముగా జరుగదు" అంటూ నేడు మారిజన్‌లో గాంధిమహాత్ముడు వ్రాసెను.

ఆయన యింకను యిట్లువ్రాసెను:—

అమెరికాలోను గ్రేటు బ్రిటనులోను యీ తీర్మానంమీద వేసే రంకెలుచూస్తే కాంగ్రెసును అణచివేసేట్లే ఉంది. అందువల్ల ప్రజలను తాత్కాలికంగా పంచి ఉంచవచ్చు. కాని ఒక్కసారి యెదురు తిరిగింతరువాత ఆజ్వాలను చల్లార్చటం మాత్రం సాధ్యంకాదు.

డెయిలీ హెరాల్డు బ్రిటిషు కార్మికపక్షము విమర్శకులందరినీసూడా అతిశయోక్తులలో మూసణలలో మించిపోయినది.



కాంగ్రెసు కోరింపీమిటో తెలుసుకోవలెనని కొంచెం కష్టబడితే యెంతబాగుండెది!

విమర్శాంశమేది?

బ్రిటిషు అధికారము యీదేశములో లేకుండా పోవాలనేకోరిక న్యాయమునే అంగీకరించారు. అయితే అందుకు సమయాసమయాలు లేవా యిదేనా సమయము అనే విషయంమాత్రం విమర్శాంశమైంది. ఈ ఉద్యమాన్ని యెందుకు తలపెట్టవలసివచ్చిందో వర్కింగుకమిటీ తీర్మానంలో స్పష్టంగా వివరించిఉన్నారు. దాన్నే నేను వివరించెదను. భారతదేశం యుద్ధంలో పూర్తిగా పాల్గొనటంలేదు. అందుకు మాకు కొందరకు సిగ్గుగాఉంది. అంతేగాకుండా మేము పరాధీనులంగాకుండా స్వతంత్రులముగా ఉన్నట్లయితే మహావిపత్సమస్థితి కింకనురానున్న యీ ప్రపంచయుద్ధంలో ప్రాముఖ్యతను వహించగలవారమే అనిన్ని ఉంది. ఇప్పుడు భారతదేశానికి స్వాతంత్ర్యం యీయకపోతే యీ సత్యాగ్రహాలు జయోజ్జ్వలంగా కూర్చోగూడదు. చాలాకష్టాలు సనుభవించడానికి సిద్ధముగా వుండవలెను. ఈలాటికష్టాల సనుభవించడానికి వెనుదీయనివారుమాత్రమే దీనిలో చేరవలెను. అహింస కెంతమాత్రము భంగం విమర్శాంశమేది?

బ్రిటిషు అధికారము యీదేశములో లేకుండా పోవాలనేకోరిక న్యాయమునే అంగీకరించారు. అయితే అందుకు సమయాసమయాలు లేవా యిదేనా సమయము అనే

(4-వ పేజీ చూడుడు)

పునరాలోచన మొర్పవలెను

సం॥ కాం॥ కాంగ్రెసుసభ్యునిఉపవాసదీక్ష

కొన్నూరు, ఆగస్టు 1:—

"ప్రస్తుతస్థితిలో సత్యాగ్రహమును ప్రారంభించుగూడదు గనుక వార్ధా తీర్మానమును గురించి మళ్లీ ఆలోచించవలెనని భా. కాం. సంఘమువారు కార్యసంఘమువారికి సిఫారసు చేస్తున్నాను" అనే తీర్మానమును బొంబాయిలో భా. కాం. సంఘసభలో ఉపసంహరిస్తానని సంయుక్తరాష్ట్రాల రాష్ట్రీయకాంగ్రెసు కార్యసంఘసభ్యుడైన సంకిత బాల కృష్ణశర్మగారు నోటీసు యిచ్చారు.

(2-వ పేజీ చూడుడు)



కడపటి పోరాటము

ప్రజలు అన్ని విధములగ త్యాగములకు సిద్ధముగ నుండవలెను

ఉద్యమపు తీవ్రస్వరూపము పూర్ణ రాజేంద్రప్రసాదుగారి ప్రకటన

పాట్నా, ఆగస్టు 1:—

నేడు పాట్నాలోని బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు కార్యాలయంలో అవసరసమాలోచన జరిగింది. పురస్కరిస్తూ రాజేంద్రప్రసాదుగారు చెప్పారు.

"నేనుకాని బొగ్గులోలో సిస్తుల నిరాకరణ సత్యాగ్రహము జరిగింది. ఈ యుద్ధారంభమైన తరువాత వ్యక్తిగత సత్యాగ్రహము కొంతకాలము జరిగింది. ఇదివరకు జరిగిన సత్యాగ్రహము లన్నీ యిప్పుడు జరుగుతున్న సత్యాగ్రహము ముందు దిగదుడుపే.

అధికార్లు కఠినచర్యలు జరుపవచ్చును

ఈసారి అధికారులు మిక్కిలి కఠినమైన పద్ధతులు నవలంబిస్తారు. సత్యాగ్రహుల మీద తుపాకులను కాల్పుట బాంబులను వేయుట సాయుధులను వశపరుచుకొనుట మొదలైనవన్నీ జరుగుతాయని తోస్తుంది. ఈసారి సత్యాగ్రహులు జయోజ్జ్వలులై హాయిగా కూర్చోగూడదు. చాలాకష్టాలు సనుభవించడానికి సిద్ధముగా వుండవలెను. ఈలాటికష్టాల సనుభవించడానికి వెనుదీయనివారుమాత్రమే దీనిలో చేరవలెను. అహింస కెంతమాత్రము భంగం

(2-వ పేజీ చూడుడు)

రీటా

తలవెంట్రుకలను పెంచును

రీటా పదుట్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నితుసాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బద్దులు, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా ఆశ్చర్యముగ పనిచేయును, వేనకువేలు వాడి సంతృప్తిని పొందియున్నారు. మీరుకూడ వేటినుండియో రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును. వెల సీసా 12 ఆణాలు.

కృష్ణవేణి:

రీటా శక్తిని సువాసనకలిగి, మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. తలనెట్రుకలను రాలకుండజేసి, కొత్త వెంట్రుకలను పెంచుటకు రీటా సాటిలేని హెయిర్ టానిక్ అని నిస్సందేహముగ చెప్పగలను.



రీటా హెయిర్ టానిక్

WANTED

WANTED 250 CANDIDATES FOR Railway Services as Station Masters, Guards, Signallers, Ticket-collectors. Free quarter. Railway fare paid. Scholarship Rs 80. Apply with 0-1-6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryaganj, Delhi.

వేలము నోటీసు

ఐ. పి. నెం. 64 ఆఫ్ 1939.

హెచ్. యం. ఇబ్రహీంశేట్ & సన్స్ వెల్వెస్సీ లిందరభ్యుదున మద్రాసు

ఎగ్మూర్ స్టర్టాంయివద్ద ఇబ్రహీంశేట్ కాలనీలో శేట్ కాలనీ 1-వ విధియందలి దాదాపు 14 గ్రౌండుల ఇండ్లస్థలము, ఇబ్రహీంశేట్ కాలనీలోని పదగస్థలమునుబద్దనే ది 1942 ఆగస్టు 15-వ తేదీ శనివారం సాయంత్రము గం 5 లకు వేలము దాగులు మెపర్సు మూర్తే ఆండ్ కో. వారిచే వేలము చేయబడును.

ఇతర వివరములకు, మద్రాసు ఆఫీషియల్ లిక్విడేటర్, నెం. 48, డర్ త్యాగరాయరోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసునకుగాని లేక మెపర్సు మూర్తే ఆండ్ కంపెనీ, ఆక్షనీర్సు /18, మౌంటురోడ్డు, మద్రాసునకుగాని వ్రాసుకొనుడు.

(అశ్వ)

ఈ ఆయుర్వేదాయుర్వేద గ్రంథకర్తగారి యోగచూర్ణము

(బలవర్ధక ఆహారము - ఔషధము గాదు)

"శతకోటి దరిద్రులకు అనంత కోటి వుపాయములు" అని ఒక సామెతగలదు. ఇది నూటపట్ల మిక్కిలి సార్థకమైనది. నేనుగాలిలో యీదుటను అభ్యసించు శాలములో ఒక్కొక్కప్పుడు పాలు, పెరుగు, వెన్న, మీగడ, నెయ్యి మొదలగు పోషక పదార్థములు దొరకక పోవుచుండేవి. అట్టితరి గలగు బాధను నివారించుటకై ఆయుర్వేద, ప్రకృతి, యోగశాస్త్రాలను సారముగా కూర్చుటను తయారుచేసి వాడుకొనుచుండిన ఇందువలన పై పాలు వగైరా పదార్థముల తగ్గినను బాధ లేకుండెను, దేహము చల్లగా నుండుచుండెను. యోగాభ్యాస కాలమునందలి దేహశ్రమ చల్లదనమును గలిగించునది గాన దీనికి "యోగచూర్ణము" అని పేరిడితిని. అత్యధికపోషక పదార్థములు అతిస్వల్ప ప్రమాణములో ఇవ్వబడిన ఒక ఆహారవిశేషము. ఇది మందు గాదు. మంచి జీర్ణశక్తిగలవారు నాల్గురోజుల పూటకు అరతులము చొప్పున శాలము తుములు దీనిని పుచ్చుకొనుచో ఆకలి మందగించిపోవును. దీనినిబట్టియే దీని పోషకత్వమును తెలుసుకొనవచ్చును. పప్పు, పెరుగు, నెయ్యి, గడ్డకూరలు, పాయసము, హల్వా, లడ్డు, మైసూరుపాకు, జిలేబి, మినపసున్ని వగైరాలను విశేషముగా వాడినచో గురుత్వము చేయుటలేదా? ఈ యోగచూర్ణము సేవించుటచే అత్యుష్ణమువల్ల కలిగిన ఆజీర్ణము, మలబద్ధకము, నుండి బలహీనత, వగైరాల నివారణమగును. అతిమూత్రము, మధుమేహము, మేహవాతము, (రక్తపుపోటు) శీఘ్రస్ఖలనము, పుక్లనపుష్పము, గనేరియా, పుట్టుకొకాకము, వద్రముల బుహీనత, చిక్కిపోవుట, బుఱుకుర్తిము జారీకావుండుట, అధికముగా అగుట, బుఱుకులపుసొప్పి, తెలుపు, దొరుకుపడుసునువ్యాధి, మొండలను స్త్రీవ్యాధులు నివర్తించును. సమస్త మేహవ్యాధులలోను, పిత్తవాతములలోను అమృతముగా పనిచేయును. ఉష్ణతల్పయోగులవారికి సంజీవి బలము, కాంతి, పీర్యవృద్ధి ఇత్యాదులు లభించును. 40 గ్రోజులకు 10 తులముల డబ్బా రు. 2-8-0, పోస్టేజి 7 అణాలు.

సుప్రసిద్ధనటీమణి కొమ్మారి పద్మావతీ దేవిగారు ఇట్లు వ్రాయుచున్నారు.

"మీ యౌషధంవల్ల మా కుటుంబానికి చాలా సుఖదాలు కలిగినై. ఇదివరకు వున్న జబ్బులు పోయినాయి." —పద్మావతి

శాలియాత సర్ రాధాకృష్ణన్ ప్రభృతులు కొనియాడిన గ్రంథరాజము. వెల రు. 1, పోస్టేజి 4 ఆణాలు.

మా మందులలో నోగనివ్యాధికి, ఆరోగ్యాభివృద్ధి, మోక్షసాధనకలయ యోగశాస్త్ర పద్ధతులు ఉపదేశింపబడును.

శ్రీమద్భట్టర్ వీరరాఘవాచార్యులు, యోగమందిరము, ఇలింద్రవారిపేట, ఒంగోలు.

సలహా సంఘాలు

ప్రభుత్వం వ్యతికూలవైఖరి

సం॥ రాష్ట్ర ప్రతినిధుల సభ తీర్మానాలు

లక్నో, ఆగస్టు 1:—

సంయుక్తరాష్ట్రీయుల ప్రథమ పత్రికల సభ రెండవసారిసమావేశము ఎస్. ఎ. క్రైల్వి గారి అధ్యక్షతను నేడు జరిగెను. చాల తీర్మానములు ఆమోదింపబడినవి.

ఢిల్లీ ఒడంబడిక

ఢిల్లీ ఒడంబడికప్రకారం ఏర్పడిన సలహాసంఘములు ఇండియా మొత్తంపై పత్రికలకు చాలమేలు కలుగునని తలంచినంత ఎక్కువమేలు కలుగలేదు. కావున స్థాయి సంఘంవారు యీఅడ్వైజరీ కమిటీ పద్ధతి, సూచ్యుట్టకై ప్రయత్నించవలసినదిగా కోరుచున్నారు. ముఖ్యంగా సం॥రాష్ట్రములలో ప్రభుత్వంవారు యీపలహాసంఘమును స్థాపించుటకే యిష్టపడలేదు. కావున, బానిసిభ్రాన్సులను నిరాకరించియు, దానిని సంప్రదింపలేమునియు నిర్ణయించి, తీవ్రశత్రుత్వంతో పనిచేయుచున్నారు.

కావున యీరాష్ట్రంలో మాత్రం యీ పద్ధతిని తొలగించుటలో పూర్తిగ సహరించుటకు చేయవలసి తీర్మానించబడెను. పత్రికా సంపాదకుల సభకు ఢిల్లీప్రభుత్వానికి జరిగిన ఒప్పందమును యీ రాష్ట్ర ప్రభుత్వమువారు పాటించవలసినదిగా ఆనుసరించునట్లు స్థాయిసంఘంవారు విజ్ఞప్తిచేయవలెనియు, యీ రాష్ట్రసంఘము కందు యిరువురువంతి నిధులచే చేర్చుకొనవలెనియు, తీర్మానించబడెను.

స్థాయిసంఘ ప్రశంస

పత్రికల స్వాతంత్ర్యం కాపాడుటకు పత్రికా సంపాదకుల స్థాయి సంఘంవారు చేయు కార్యములన్నింటికి యీరాష్ట్రీసభవారు పూర్తిగ తోడ్పడెదరు.

పత్రికలకు సలహాచేయు పద్ధతి మార్చుచు కా. రామారావుగారు తీర్మానం ప్రతిపాదించిరి. జిల్లాలనుండి వివిలేఖరులు వ్రాసే వార్తలు, న్యూసు ఏజెన్సీలు పంపే వార్తలు, సంపాదకులకు సరాసరి చేరి పెడపడే, వారు సందేహమున్న అధికారులపు ప్రకటించుటకు అనుమతి పొందే యేర్పాటుండాలికాని, సమాచారం బయటకు రాకుండా చేసే ఆమోదించడంలో ఆలశ్యం చేయరాదనియు ఆతీర్మానం కోరుచున్నది. ఆమోదించబడెను.

కాకితానికి కరువు

కాగితం ధారకమండుట చాల చిక్కుగనున్నది. కావున, ప్రభుత్వంవారు పెంటనే ఏదోచర్య తీసుకోవున్న ఉపయుక్తమని చిన్న పత్రికలన్నీ నిలిచిపోవలసి వచ్చునని వేరొక తీర్మానం గావించబడెను. పారిశ్రామికులు ధేశభక్తితో ఒకకాగితంపరిశ్రమ స్థాపించవలెనని కోరబడిరి.

ఈసభ తీర్మానములు ప్రభుత్వంవారు ఆంగీకరించునట్లు కూచుటకై గవర్నరువద్దకు రాయబారం పెడల నిశ్చయించిరి.

హిందూస్థాన్ టైమ్సు కేసులో దేవదాస గాంధిగారి చర్య నభినందించుచు వేరొక తీర్మానం గావించబడెను. నేమలు హెరాల్డుపత్రిక ధరావత్తు రూ. 6000 తీసుకొనుమరల 12000 కోరిన సం॥రాష్ట్రి ప్రభుత్వ చర్య నిరసించబడెను.

గాంధి-ఆని సమావేశం జరుగదు

వర్ధా, ఆగస్టు 1:—

గౌ॥ ఎం. ఎస్. ఆనీగారు, ప్రజాసాయి సంఘసభ్యులు యీనెల 6వ తండవ వారంలో దక్షిణదేశ సంచారం ముగిసినాక గాంధిగారితో మాఁడవత్తురని పత్రికలలో పడిన వార్తకు విధారంలేదని నేనాగ్రామంలో విచారించగ తెలిసెను. ఇంతవరకు గాంధిగారికి ఆనీగారి వద్దనుండి ఎటువంటిసందేశం రాలేదట యున్నపై పెద్దు ప్రెసువారికి తెలిపెను.

భారత క్రైస్తవ సంఘం ప్రతినిధులు

మహాత్మునితో సంభాషించుట

వార్ధా, ఆగస్టు 1:—

భారత క్రైస్తవ సంఘము అధ్యక్షుడు రామచంద్రరావు, కార్యదర్శి రాజ్లిరాం, కార్యవంఘ సభ్యుడు చేతుసింగుగార్లు నేడు మధ్యాహ్నము నేవాగ్రామములో గాంధి మహాత్ముని సందర్శించిరి. "ఇప్పుడు సత్యాగ్రహమును ప్రారంభించగూడదు. ముందుగా హిందువులకు ముస్లిములకు సమాధానము కుదరవలెను"అని వీరు మహాత్మునితో చెప్పారని తెలిసినది.

అలహాబాదులో ఉత్సవం

అలహాబాదు, ఆగస్టు 1:—

నిషు వాజ్ఞి ఉత్సవం యిరిసం ప్రభుత్వ భోలీతో ప్రారంభమయ్యెను. అలహాబాదు విశ్వవిద్యాలయ యూనియను అధ్యక్షుడు జాతీయపతాకోత్సవమును యూనివర్సిటీ భవనముపై జరిపెను.

మహాత్మునికి ఆనీగారి విజ్ఞప్తి

రాజకీయ పార్టీలసభను సమావేశ పరుపవలెను

తిలకు మృతవార్షికసభలో ప్రసంగం

పూనా, ఆగస్టు 1:—

దేశమునందు ప్రస్తుత క్లిష్ట పరిస్థితి లోలగించుటకు ముఖ్య రాజకీయ పార్టీలసభ యొకటి అందరు ఏకముగా బ్రిటనుకు తమ కోరిక తెలుపు నిమిత్తం సమావేశపరచాలని గౌ॥ యం. ఆర్. యస్. ఆనీగారు బ్రైస్రాయి కార్యవర్గసభ్యులు యీవాళి మధ్యాహ్నం 3 గం॥ శ్రీ॥ లోకమాన్య తిలకు 22 వ మృతవార్షికము సందర్భమున తిలకు స్మారక మందిరమున మాట్లాడుచు చెప్పిరి. ఈవివయమై మహాత్మ గాంధిగారికిని, కాంగ్రెసకునొక విజ్ఞప్తి గావించిరి.

తిలకు మహాశయుని రాజకీయ విచక్షణత దేశభక్తిని గౌ॥ ఆనీగారు ఉగ్గడిస్తూ దేశమంతటికి మేలుకై ఐకమత్యం పొందటానికి తిలకుగారు అహరహర మైనప్పుడు పార్టీ హద్దులను అతిక్రమించుటకు కూడా వెనుదీయనివారై యుండిరని యు, యిపుడు వారు జీవించియుండినచో ప్రజలు దేశరక్షణకు గడంగనవలెనని తప్పక ఉద్బోధించగలవారే యని ఆనీగారు చెప్పిరి. భారతదేశమంతయొక్క అభిప్రాయమున తిలకుగారు సంపూర్ణముగా విశ్వాసము కలిగియుండిరనియు అందుకు గానే బెంగాలు విభజనను వారపుడు ప్రతిఘటించిరనియు గౌ॥ ఆనీగారు వచించిరి.

కాంగ్రెసుభవనమున సభ

పూనా, ఆగస్టు 1:—

స్వపరిపాలనాబాధ్యత దేశరక్షణ బాధ్యత పరస్పరము ఒకటిపై యొకటి ఆధారపడియున్నవని, వాటిని పేరుచేయుట దుస్సాధ్యమనిన్ని బాలగంగాధరతిలకు దూరదృష్టితో 22 యేండ్లక్రితం పలికిన భావములే నేడు కాంగ్రెసు విధానానికి ఆంతర్గర్భితమునై యున్నవని శ్రీ॥ శ్రీ॥లోకమాన్యతిలకు22వవర్ధంతోత్సవసందర్భమున యీదినం సాయంత్రం కాంగ్రెసుభవనమున జరిగిన బహిరంగసభలో బొంబాయి మాజీమంత్రి శ్రీ బి. జి. ఖేర్ గారు ఉపన్యసిస్తూ చెప్పిరి.

బొంబాయిలో సభ

బొంబాయి, ఆగస్టు 1:—

తిలకు మహాశయుని 22 వ మృతవార్షికోత్సవం యిదినం బొంబాయిలో జరుపబడెను. అనేకవేలమంది చౌపాతిలో తిలకు శిలావిగ్రహము చుట్టు గుమిగూడి దానికి పుష్పమాలలు వేసిరి. సగ్గిదాని మాస్టరుగారు జాతీయపతాకమును ప్రతిష్ఠిస్తూ తిలకుమహాశయుని ప్రశంసించిరి.

సాంఘిక సమస్య పరిష్కారం ప్రధానం

కాంగ్రెసుకు వంజాబు ప్రధాని హితవు

లాహోరు, ఆగస్టు 1:—

మధ్యప్రాముఖ్యమని భారత సేనలను చూడడానికి పంజాబు ప్రధానమంత్రి సర్ సికందరు హయాతుఖాను గారిప్పుడు దక్షిణాఫ్రికాకు వెళ్ళుచున్నారు. వారి తీర్మానమును గురించి సర్ సికందరుగారు శీలీలాగు ఒక ప్రకటన చేశారు.

"దేశమునకు నిజమైనలాభము కలిగేలాగు భారత కాంగ్రెసు సంఘమువారు వారి తీర్మానములలో చాలామార్పులను చేయవలెను. ఇప్పుడైనా వారు వుచితజ్ఞతతో యీలాగు చేస్తారని నేను మనఃపూర్వకముగా ఆశిస్తున్నాను. సహేతుకమును, ప్రకృతిసిద్ధి కనుగుణమును అయిన దృక్పథమునుంచి పని చేయుటకు కాంగ్రెసునాయకులు నిర్ధారణ చేసినయెడల సమాధానమును కుదుర్చుటకు ప్రయత్నము చేయుటలో నిన్నగారు సహాకారము చేయుటకు అంగీకరిస్తారు.

ఇండియాకు స్వాతంత్ర్యము లభించుటకు సాంఘికసమస్యయే యిప్పుడు ప్రబల నిరోధకముగా నున్నది. కాంగ్రెసువారు సత్యాగ్రహమును ప్రారంభించినచో భారతదేశరక్షణకు భంగము కలుగుతుంది. భారతదేశమంతయొక్క భావిభాగ్యమునకుకూడా హాని కలుగుతుంది. దీనిని మానిచేసి సాంఘికసమస్యను పరిష్కరించుటకు వారు గట్టిప్రయత్నమును చేసిన యెడల వారు దేశమునకు గొప్పసేవను చేసిన వారవుతారు, ముస్లిములున్నూ, యితర అల్ప సంఖ్యాకసంఘములవారున్నూ కోరుతున్న న్యాయమైన కోరికలకు కాంగ్రెసువారంగీకరించవలెను. వారీలానుచేస్తే తగిన సమాధాన విధానము తప్పకుండా యేర్పడుతుంది.

టూబ్రూకుపై బ్రిటిష్ విమానదాడి

కెయిరో ప్రాంతంపై శత్రు విమానదాడి

అలెగ్జాండ్రియా నూయజులవద్ద హెచ్చరికలు

కెయిరో, ఆగస్టు 1:—

మిత్రమండలి విమానాలు టూబ్రూకుపై విమానదాడి గురువారంరాత్రి చేసెను. ఎల్ డాబాకు, మెర్సామాట్రూకు మధ్యనున్న సిడీహానీషవద్ద నున్న విమానాశ్రయము లనిండ బాంబులు వేయబడెను. భూకామాదకూడా దాడి జరిగెను.

టూబ్రూకులేవులోని రెండు శత్రునావలపై సూటిగా బాంబులు తగిలెను. పెద్ద మంట లేచెను. లేవులో చాలా మంటలు ప్రేలుట్లు సంభవించెను. విమానఘ్నిరంగుల మీద బాంబులు వేయబడెను.

మట్రూవద్దను, భూకావద్దను ఉన్న శత్రువుల మోటార్లు లారీలుకొన్ని ధ్వంసంచేయబడెను. మెర్సామట్రూ లేవులోని శత్రునావలమీదను బాంబులుపడెను.

శనివారం రాత్రి మిత్రమండలి విమానాలు జర్మను టాంకుదళములు ఉండే ఒకప్రాంతానికి దాడిచెయలి బాంబులు వేసెను. ఎల్ ఆమీనువద్దనున్న శత్రువుల మోటారులారీలు ధ్వంసం చేయబడెను. క్రిందినుండి విమానఘ్ని ఫిరంగులు కాల్చబడెను. శత్రువిమానాలు కూడా వచ్చి ఎదిరించెను.

కెయిరోపై శత్రువిమానదాడి

కెయిరో నగరంమీదకు గతరాత్రి శత్రు విమానాలువచ్చి బాంబులు వేసెను అని యీజిప్టు ప్రభుత్వం ప్రకటించెను. 5 గురు మరణించిరి. 12 మంది గాయపడిరి. సొత్తు నష్టం అత్యల్పము.

అలెగ్జాండ్రియా నగరంలోను, సూయజు కాల్వవద్దను, యీజిప్టులోని ఎనుప దిసుర ప్రాంతములలోని పెద్ద రాష్ట్రీయులలోన విమానదాడి హెచ్చరికలు చేయబడెను.

డ్యుసెల్ డ్రాప్‌పై దాడి

అరగంటనేపు భీషణముగా జరుగుట

ఉత్తరఫ్రాన్సులో లక్ష్యాలు బాంబుచేయబడెను

లండను, ఆగస్టు 1:—

శనివారం వెలువడిన విమాన మంత్రివర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది:—

నిన్నరాత్రి ఎక్కువసంఖ్యలో ఆర్. ఏ. యఫ్. బాంబరు డ్యుసెల్‌డ్రాఫ్‌పై కడదారుణముగా దాడి గావించెను. వాతావరణము అనుకూలముగా నుండెను. ఈ దాడి ఒక గంటలో పూర్తి అయ్యెను. పల్లపుదేశములలో విమానాశ్రయాలపై మన విమానాలు బాంబులు వేసెను. డ్యుసెల్‌డ్రాఫ్ మీద రెండవన్నర బరువుగల బాంబులు వర్షింపబడెను.

పోరాట విమానాలు ఉత్తరఫ్రాన్సులో రైల్వేలయ్యార్డులను బాంబుచేసెను. 30 బాంబరు విమానాలు, ఒక పోరాట విమానము కన్పించుటలేదు. నిన్నరాత్రి డ్యుసెల్‌డ్రాఫ్ మీద ఆర్. ఏ. యఫ్. పంపగల్గిన యింత గొప్ప విమానదళము కొంతకాలముగా దాడికి వెళ్ళియుండలేదు.

డ్యుసెల్‌డ్రాఫ్ మీద జరిగిన యీ దాడి 18 వ దాడి. ఇంత దారుణమైన దాడి యిటుపూర్వం జరుగలేదు. డ్యుసెల్‌డ్రాఫ్ పెద్ద పారిశ్రామిక కేంద్రము.

చైనా యుద్ధం

చంగ్కీను చెనీయులు ఖాళీచేసిరి

చుంకింగ్, ఆగస్టు 1:—

అమెరికా సైనిక ప్రకటన నేడిట్లు తెలుపుచున్నది.

చికియాంగు రాష్ట్రంలో వెంచోలి పూయాల మధ్య ఆగ్నేయమునగల చింగ్కీను సైనికులు ఖాళీచేసినవని శనివారం వెలువడిన సైనియయుద్ధకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది.

బోనేది దక్షిణతీరమున జపానీయులు కొత్తగాదిగి ముందుకు సాగుచున్నారని కూడా యీ ప్రకటన తెలుపుచున్నది. ఈ ప్రాంతమున యుద్ధము సాగుచున్నది.

9 శత్రువిమానాలు కూల్చబడెను

చుంకింగ, ఆగస్టు 1:—

29 జపానీయవిమానాలు నిన్న ఉభయం హాంగ్కాంగను విమానాశ్రయ నక్షత్రాలను భేదించుచుండెను. అప్పుడు 9 శత్రువిమానాలు కూల్చబడెను. బహుశా మరొకటి నాశనమైయుండవచ్చును. మాకు అమెరికను విమానాలు నష్టమయ్యెను. అయితే వైమానికులు క్షేమంగానున్నారు.

రాజేంద్రప్రసాదు ప్రకటన

(1-వ పేజి తరువాయి)

కలుగగూడదు. ఇదే ఆఖరుసత్యాగ్రహము స్వాతంత్ర్యము నిమిత్తము యిటు పైని కాంగ్రెసువారు సత్యాగ్రహములను జరుపరు. ప్రపంచంలో అన్ని దేశాలవారి సైనిక దళములను కాంగ్రెసువారు కేవలము అహింసతోనే ప్రతిఘటించవలెను. సత్యాగ్రహ ఆయుధాగారములో అహింసకంటె శ్రేష్ఠమైనఆయుధము మరివకటి లేనేలేదు.

ముఖ్యతమమగు నిర్ణయము

కాంగ్రెసు యేర్పడినదినమొదలు నేటివరకు ఈ 57 ఏళ్ళలోను యింతేముఖ్యమైన నిర్ణయము మిదివర కెన్నడుకూడా గావించబడివుండలేదు. కాంగ్రెసువారితివరకు పూర్ణస్వరాజ్యమునుకోరుతూ వకతీర్మానమును చేశారుగాని అప్పుడు కూడా వారి మనసులో దానికి కొన్ని మినహాయింపులు లేకపోలేదు. ఇండియా బ్రిటను దేశాలు మిత్రదేశాలుగా వుండపలెనని కాంగ్రెసువారు కోరుతూవున్నందున అది సాధ్యపడదన్న అభిప్రాయము అప్పుడు కాంగ్రెసువారికి నిస్సంకోచముగా కలగలేదు.

భారతదేశంలో ఐకమత్యం

ఇండియాలో వివిధ పార్టీలవారికి ఆయిక మత్యం కలిగితేగాని ఇండియాకు స్వాతంత్ర్యము నిచ్చుటకు వీలులేదని బ్రిటను దొరతనమువారు మొదటినుంచీచెబుతూవున్నారు. దీనిని కాంగ్రెసువారుకూడ సమ్మారు. ఇండియాలో బ్రిటిషువారి అధికారము తొలగితేగాని వివిధ పార్టీలకు అయికమత్యము కలదని యిప్పుడు కాంగ్రెసువారు నిర్ధారణగా తెలుకోగలిగారు. బ్రిటను దొరతనమువారు చాలా కొత్త సమస్యలను తెచ్చిపెడుతూవున్నారు. వాటిని పరిష్కరించడానికి వీలులేకుండా చేస్తున్నారు. ఇండియాకు స్వాతంత్ర్యం వస్తేగాని సాంఘికసమస్య పరిష్కారముకాదు. దేశీయులలో అయికమత్యము కుదరదు. అని మిక్కిలి సంతాపకరమైన అనుభవము వల్ల గాంధిమహాత్ముడిప్పుడు పూర్తిగా తెలుసుకొగలిగాడు.

ప్రపంచరాజ్యాలలో సంచలనము

స్వాతంత్ర్యమును బహయాట కిప్పుడు కాంగ్రెసువారు తమ అహింసాశక్తిని పూర్తిగా ప్రయోగిస్తారని తెలియటవలన యిప్పుడు ప్రపంచములో అన్నిదేశాలలోను కూడా గొప్ప సంచలనము యేర్పడ్డది.

ఈలాగు చేయడము మిక్కిలి అనుచితమని బ్రిటను అమెరికా దేశాలవారం టున్నారు.

దీనివల్ల జపాను జర్మనీ దేశాలకు ఒక విధంగా సంతృప్తి కలిగింది గాని మరొక విధంగా అసంతృప్తి కూడా కలిగింది. దీనివల్ల ఇండియాలో మిత్రమండలివారి యుద్ధ సన్నాహాలకు నిరోధము కలుగుతుందనే ఆశవల్ల వీరికి సంతృప్తి కలిగింది. తాము ఇండియాలో ప్రవేశించకుండా భారతీయులు నిరోధిస్తారని తెలియటవల్ల అసంతృప్తి కలిగింది.

జాతిజీవితంలో గొప్ప పరివర్తనం

ప్రతి జాతియొక్క జీవితములోను యేదో ఒకకాలము మిక్కిలి గొప్ప పరివర్తనము జరుగుట సహజము. హిట్లరు యీయుద్ధమును ప్రారంభించుటయన్నా, దీనిలో చేరుటకు అమెరికా మొదలైన దేశాలవారు నిశ్చయించుటయన్నా కూడా గొప్ప పరివర్తనము యొక్క ఫలితములే. ఈ దేశాలలో ప్రజలందరు తమ ప్రాణాలను కూడా వదలుటకు సిద్ధపడవలెనని యీ దేశాలవారు కోరారు. ఈ నిర్ణయములవల్లనే యిప్పుడు సంగ్రామాగ్నిజ్వాలలు ప్రపంచమునం దంతటా కూడా వ్యాపించాయి. ఇప్పుడు బార్డాలో చేయబడిన తీర్మానము కూడా యిటువంటి గొప్ప పరివర్తనము యొక్క ఫలితమే. కాంగ్రెసువారికి మరెవరితోనూ కూడా విరోధము లేదు. తాము కష్టాల ననుభవించుటవల్లను, త్యాగములను చేయుటవల్లను యితరుల మనస్సులు కరుగునాయని కాంగ్రెసువారాశిస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెసుకు ప్రతికూలముగా వున్నవారుకూడా మిక్కిలి గొప్పదైన యీ స్వాతంత్ర్య సమరములో చేయితారని మీను గట్టిగా నమ్ముతున్నాను.

బర్లినులో హెచ్చరిక

బర్లిను, ఆగస్టు 1:—

బర్లినులో యీదినం ఉదయం 4-16 నుండి 6 గంటల వరకు విమానదాడి హెచ్చరిక చేయబడెను.

రష్యంపబడిరి. హాంగ్కాంగు హూనా నుకు ఉత్తరంగానున్నది.

ఈ విమానాశ్రయంమీద జపానీయులు యిటీవలజరిపిన రెండు విమానదాడులలో 16 బీరోవిమానాలను నష్టపడిరని యీనాశ జనరలు ప్లేల్వెల్ ప్రధాన కార్యాలయమునుండి ప్రకటింపబడెను. నిన్న దాడిలో తొమ్మిది విమానాలు అంతకుముందు గ్రోజు 7 విమానాలు జపానీయులు గోల్పోయిరి.

బ్రిటను, జపానులకు భారతీయుల తుదిమాట

వార్ధా, ఆగస్టు 1:—

వార్ధాతీర్మానమునుగురించి రాజేంద్రప్రసాదుగారు వ్రాసిన వ్యాసము గాంధిసేవాసంఘము వారిచే ప్రకటించబడుతూవున్న సర్వోదయ అను సాప్తహిక ఆగస్టు సంచికలో వెలువడింది. దానిలో రాజేంద్రప్రసాదుగారు రిలాగు వ్రాశారు.

"మీరు ఇండియాలో వెంటనే స్వతంత్రత్వాధికారము వదలుకుంటే భారతీయులు దేశరక్షణకొరకు రెండు వంటి త్యాగములైనా చేస్తారు. ఎన్ని కష్టాలైనా యెదుర్కొంటారు" అని భారతీయులు బ్రిటను దొరతనమువారికి తెలియజేస్తున్నారు.

"మీరిదివరకు వశపరుచుకున్న దేశాలకు మీరు స్వాతంత్ర్యము నిచ్చియుండలేదు. గనక మీవాగ్దానములుమీద మాకు నమ్మకము లేదు. మీరు మాకేవిధమైన సహాయమును చేయనక్కరలేదు. మీరు మా దేశముమీదికి యుద్ధానికి వచ్చిన యడల మేము మీతో పోరాడుతాము. మా దేశములో మీరడుగు పెట్టడానికి వీలులేకుండా చేస్తాము. జపాను భారతీయులు ఈ విధంగ చెప్పుచున్నారు.

సాధ్యమైనంత త్వరలోనే ఇండియాకు స్వాతంత్ర్యము లభించవలెను. ఇపుడు ప్రపంచములో కలిగివున్న సమస్యలలోని చిక్కులన్నిటిని తొలగించుటలో భారతజాతీయ ప్రజాప్రభుత్వంవారు కూడా అపుడు శక్తివంచన లేకుండా పనిచేయుటకు వీలవుతుంది. ఇది మిక్కిలి కష్టమైనపని అని అందరికీ బాగా తెలిసేవున్నది. ఇండియాకు స్వాతంత్ర్యము లభించేలాను చేయగలుగుటకు తగిన శక్తిని మనకు భగవంతుడనుగ్రహించునుగాక."

రాజేంద్రప్రసాదుగారి అనారోగ్యం

రాజేంద్ర ప్రసాదుగారికి మొదటినుంచి కూడా ఉబ్బసముజబ్బు వుంది. అది తెర్లిపోతూ మళ్లీ హెచ్చుతూ వుంటుంది. ఇప్పుడది మళ్లీ హెచ్చింది. జ్వరముకూడా వస్తున్నది. అందువల్ల రాజేంద్రప్రసాదుగారు యీవారములో బొంబాయిలో జరుగుచున్న భారత కాంగ్రెసు సంఘముల సభలకు వెళ్లజాలరని తెలిసింది.

పెట్టడానికి వీలులేకుండా చేస్తాము. జపాను భారతీయులు ఈ విధంగ చెప్పుచున్నారు.

సాధ్యమైనంత త్వరలోనే ఇండియాకు స్వాతంత్ర్యము లభించవలెను. ఇపుడు ప్రపంచములో కలిగివున్న సమస్యలలోని చిక్కులన్నిటిని తొలగించుటలో భారతజాతీయ ప్రజాప్రభుత్వంవారు కూడా అపుడు శక్తివంచన లేకుండా పనిచేయుటకు వీలవుతుంది. ఇది మిక్కిలి కష్టమైనపని అని అందరికీ బాగా తెలిసేవున్నది. ఇండియాకు స్వాతంత్ర్యము లభించేలాను చేయగలుగుటకు తగిన శక్తిని మనకు భగవంతుడనుగ్రహించునుగాక."

సున్నితమైన చర్మమునకు
ఎక్కువ సంరక్షణ అవసరము

మీ పసిబిడ్డ మృదువైన చర్మమునకు కూటికూర మెడిశేటెడ్ టాయిలెట్ సబ్బును (Cuticura Medicated Toilet Soap) ఉపయోగించి చర్మమునకు మరింత సంరక్షణ నొసగుము. నెయ్యిసబ్బులవలన పసిబిడ్డల మృదువైన చర్మమునకు చెమటపు కలుగును. చర్మమును మృదులపరచి, పుండ్లను మాన్పు, వివనివారకర మగు వస్తువులు కూటికూర సబ్బునందు (Cuticura Soap) గలవు.

కమిస్టు లందరివద్దను, బజారులలోను దొరకును.

కూటికూర సబ్బు
CUTICURA SOAP

కూటికూర సబ్బు (Cuticura Soap) యిప్పుడు (స్నానమునకు) పెద్ద బిళ్లలుగాను, (మాదిరి సైజులో) చిన్న బిళ్లలును దొరకును.

మీరేల
సన్నపడి
ఆరోగ్యమును
పెంపొందించు
కొనగూడదు

ప్రతిదినము రాత్రి రెండుబైలీన్సు పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించిన ఉపవాసములు చేయకుండ, లేక ఎక్కువవ్యాయామము చేయకుండ మీరు ఆరోగ్యముగను, బక్కపల్చగాను, అందముగను నుండవచ్చును.

బైలీన్సు మీకు బక్కదనములోనే నుండుమును కలిగించును. త్వరలోనే మీదొయిక్కు స్థూలశరీరములో మార్పు కానిపించును. అందుచేత ప్రతివారు ఆశ్చర్యపడునట్లు యీ బైలీన్సువల్ల, నిద్రించుచు, సన్న పడుదురు.

O

బోజో 1,000,000 బైలీన్సు అమ్మబడుచున్నవి. మందులవర్తకులందరుఅమ్ముదురు. ఖరీదు సీసా రు. 1/- శాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి అణాలీటి పంపుడు.

చాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

బైలీన్సు పనిచేయు విధము:-బైలీన్సు శ్రేష్ఠమైన వనస్పతులచే తయారుచేయబడుటవల్ల వాటిని సుఖముగా ప్రతిరాత్రి సేవించవచ్చును. అవి మీ శరీరతత్వమును బలపర్చును. గర్భమును పుష్టిపర్చును. ప్రతిదినము సుఖవిరేచనమగునట్లు చేయును. ఈ విధముగా మీ ఆరోగ్యమును పృష్ఠిచేయుచు అందమును చేకూర్చును.

BILE BEANS
బైలీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

ఆగస్టునెల 3 వ తేదీ మొదలు 9 వ తేదీ వరకు వారఫలితాలు

ధ ర లు

పట్టు, ఉన్ని, ప్రత్తి, (బ్రోచి)

ఉన్ని నిలచియుండును. పట్టు రసుండియు కొంతహెచ్చును. బ్రోచి (ప్రత్తి) వ్యాపార సరళి ఎక్కువమార్పులు లేక నెమ్మదిగ యుండును. పైవారములో కొంత మార్పులకు అవకాశములుకలదు. కాన వ్యాపారస్థులు జాగ్రత్తపహించుట అవసరము.

బం గారు - వెం డి

చలామణి కొద్దివారలతో నిలచి యుండును.

వా ట లు

చలామణి మందముగ యుండును.

ధాన్యములు-ఆహారవస్తువులు

ముఖ్యధాన్యములు (వరి-గోధుమ) క్రయ విక్రయములు హెచ్చును. ధర నిలచియుండును ఎఱ్ఱధాన్యములు కొంచెముతగ్గును. వంటలవస్తువులు, నూనెధాన్యముల (అవిశె వేరుశెనగ) కొంచెము హెచ్చును.

వ ర్ష ము

తూర్పు జిల్లాలయందు ఖండవృష్టి కలుగును.

వి శే ష ము లు

యుద్ధభయము హెచ్చును. ప్రజలుద్రేకపూరితులై యుందురు. విప్లవములు ఈతి బాధలు కలుగును.

లగ్నఫలవంతులు

మే ష ం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో ముఖ్యరంగాలన్నిటిలోనూ మీ స్థితి ప్రోత్సాహకరంగా యుండే సూచనలు లేవు. సరిపడని వ్యక్తులతో ప్రవేశానికి, దురాలోచనలకూ అవకాశం ఉన్నది. సహాయం పొందినవారు కూడా సమయంలో కాన్పించరు. ఉద్రేకాన్ని పురికొల్పే పరిస్థితులుస్థిరపడవచ్చు. శాంతముగా, మౌనంతో కాలంజరపండి. అన్ని సద్దుబాటు అవుతవి.

2, 3 అనారోగ్యం కర్పు హెచ్చు 8, 9 భయవార్త కీర్తి.

వృ ష భం

[కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

ఈవారంలో యత్నకార్యాల్లో మొదట స్వల్పకాలవిలంబం, ఆటంకం కలిగినా జయం మీకే కలుగుతుంది. పైపుణ్యంతో శత్రువ్యూహాన్ని భేదించకలుగుతారు. ప్రజాబాహుళ్యాన్ని మెప్పించగల మీవచన పరిణామం హెచ్చుతుంది. వ్యాపారంలో లాభం. ఉద్యోగంలో పేరు, కలిగే సూచన లున్నవి. ఆరోగ్యం బాగాయుంటుంది. ప్రయాణం 7 వ తారీ సాగదు. స్పెక్యులేషన్ లాభించును

4 సంతోషం 8, 9 కళాకర్షణ. యత్న లాభం.

మి థు న ం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ పరిస్థితి ముఖ్యరంగాలన్నిటిలో కూడా క్రిందటివారం కన్నా ప్రోత్సాహకరంగా యుండే సూచనలున్నవి. క్లిష్టపరిస్థితులను నైపుణ్యంతో సద్దుకోగలుగుతారు వ్యాపారంలో జాగ్రత్త కలిగియుంటారు. సారస్వతయత్నం వెనకబడుతుంది. ఆర్థిక బలిష్టి కొంచెం తగ్గుతుంది. ప్రయాణం నిరాశాకరం సాగదు. నూతన యత్నానికి, ముఖ్య కార్యముసింపుకు 3, 4 అనుకూలం.

క ర్కా ట క ం

(పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో మీ జన్మరాశిలోకుజుడు ఉపచయంలో మిత్ర, స్వజనేత్రములలో యుండుటచేతవల్ల మీలో చాలామందికి పరిస్థితులు ముందు గోయి, వెనుక నూయిగా కాన్పించగలవు. యత్న కార్యాలయందు మనస్సు నిలువకపోడానికి, అనవసరవాగ్వాదానికి, కుటుంబంలో వివాదాలు, కలిగే సూచనలున్నవి. మనస్సు ఉద్రేకపూరితంగా యుంటుంది. ప్రయాణం అనుకున్నట్లు సాగదు. సమయంలో సహాయంఅందదు స్పెక్యులేషన్ లాభిస్తుంది.

సిం హం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో ముఖ్యరంగాలన్నిటిలో కూడా నందు చెనుకలు విచ్చలవిడుచుకుంటే కొంతమేలు కలుగుతుంది. జరిగిన వ్యయం మిమ్మల్ని బాధిస్తుంది. యత్నకార్యంలో ముందువెళ్లాలని అనుకుంటారు కాని ఆటంకం కాలవిలంబం కలిగే పీలున్నది ప్రయాణం లాభకరంకాదు. ఉత్సాహం యుండదు. స్పెక్యులేషన్ కొంత లాభకరం.

2 ఆశ్లేష, విచారం, భర్తృ. 4, 6 మిత్ర, శుభవార్త.

క న్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త, చిత్త 1, 2 పాదాలు.)

లగ్నాధిపతి లాభంలో, రాజ్యంలో శుభగ్రహబలం యున్నా అష్టమాధిపతి వ్యయంలో అనుకూలుడుకాడు.

ఈవారంలో ముఖ్యరంగాలన్నిటిలోకూడా పరిస్థితులు అనుకూలంగా అగపడి తలపన తప్పుదారి త్రొక్కే సూచనలున్నవి. జాగ్రత్తగ గమనించియుండండి. ఆరోగ్యం 6 దాకా బాగాయుండదు. ప్రయాణం సాగదు. ముఖ్యపరిస్థితులకు ఆటంకం కలుగుతుంది. స్పెక్యులేషన్ లాభించదు.

తు ల

(చిత్త, 3, 4 పాదాలు; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 5 6 తేదీలలోతప్ప మిగతా అన్నిముఖ్యరంగాలలోకూడా ప్రోత్సాహకరంగా యుంటుంది. యత్నకార్యాల్లో ఆటంకాలను లక్ష్యంచేయకండా ముందుకి పోగలుగుతారు. వృత్తివ్యాపారాలలో మిత్రుల గురితప్పదు. ముందువెనుకలు ఆలోచించినదే పనిచేయుదురు. ప్రయాణంజరిగి లాభిస్తుంది. స్పెక్యులేషన్ లాభించదు.

8 వినోదం 9, 6 అనారోగ్యం విచారం ఖర్చు హెచ్చు.

వృ శ్చి క ం

(విశాఖ 4 పాదం అనూరాధ జ్యేష్ఠ)

ఈవారంలో మిగ్రహస్థితి క్రిందటివారం కన్నా ప్రోత్సాహకరంగా యుంటుంది. సంసారంలో అభిప్రాయభేదాలు తగ్గుతవి. నిన్నపాటి మిత్రులను కలుస్తారు. యత్నకార్యానుకూలత కలుగుతుంది. కొంచెం ఆలస్యంగానైనా సహాయం అందుతుంది స్పెక్యులేషన్ లాభించదు. చదువు సాగదు. ఖర్చు హెచ్చుతుంది.

6-ప్రయాణయత్నం, యత్నకార్యసిద్ధి

ధ ను స్సు

[మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం]

ఈవారంలో మిగ్రహస్థితి ప్రోత్సాహకరంగా యుండడంచేత ముఖ్యరంగాలన్నిటిలోకూడా మెలకువ కలిగి ముందుకు పోలుగుతారు. మంచిమిత్రుల సహాయం కలుగుతుంది. వృత్తి వ్యాపారాలయందు శ్రేష్ఠం హెచ్చుతుంది. ఖర్చు హెచ్చినా సుఖంగా కాలంగడుస్తుంది. తరి, స్థిరాస్తి ప్రాప్తి కూడా ఉంటుంది, "మిస్" అంటారు. "మిస్" అనేది ఇంగ్లీషుమాట. "మిస్ మేయో" అని ఇంగ్లీషులో దొరసానిపేరు ఉంటే, "మేయోకన్య" అని తెలుగులో తర్జుమా చెయ్యాలి. "మిస్" అనే ఇంగ్లీషుమాటకు "తప్పిపోవడం" అనే అర్థంకూడా ఉంది "నేను రైలు మిస్ అయినాను" అని అంటానుకోండి- "నేను రైలు కన్య అయినాను" అని తర్జుమా చెయ్యకూడదు "కార్ రైలు తప్పిపోయింది"- అని తర్జుమా చెయ్యాలి ఇంగ్లీషుదొరసానులలో పెండ్లియీడు చాలా కాలంక్రిందనే తప్పిపోయిన వృద్ధకన్యలు చాలామంది ఉన్నారు. అందువల్ల రైలు తప్పినట్లుగానే పెళ్లి యీడుతప్పినవారిన్నే 'మిస్' అని ప్రయోగించడం యుక్తమేమో అని నాకు అనుమానం కలిగింది. చాలామంది ఆడసినిమాతారలకు 'మిస్' అనే శబ్దం ఉపయోగిస్తున్నారు. మాచిత్రపాడలో మిస్ కల్యాణి అనే సినిమాతార ఉంది. కల్యాణిని చాలా మంది పతికాప్రతినిధులు ఆడిగిచూచారు "మీకు కల్యాణంచేసికోవలెనని సంకల్పం ఉన్నదా? ఉన్నట్లయితే మాతో చెప్పండి. పత్రికలలో ఆవిషయం ప్రకటిస్తాం" అని మెయిలుకు అన్నారు. కాని, "సినిమా పాటసారుతూంటే పెళ్లి ఎందుకండీ? పెళ్లి చేసుకుంటే ఈ రూపం నా సౌందర్యం పాడైపోతుంది. అది లేకపోతే, నాకీ పేరు ప్రఖ్యాతి ఎట్లావస్తుంది? ఫిల్మ్ప్రపంచంలో రూపలావణ్యాలని తొక ఉపాధి ఉంది. ఉపాధి లేకపోతే, నాకు సమాధితప్ప మరొకటి లేదు. ఫిల్మ్ములలో ఉన్నంతకాలమూ నేను పెళ్లి చేసుకోనకపోయినా, "తార! తార!" అని నన్ను గౌరవిస్తారు. నేను ఈ ఫిల్మ్ప్రపంచంలో లేకుండా అవివాహితనుగా ఉంటే "జార! జార!" అంటారు. రవ్వంత వ్యత్యాసంలో తార, జార అవుతుంది తారను గౌరవిస్తారు జారను తంతారు. కనుక అపకీర్తి లేకుండా హాయిగా గడచిపోతున్న జీవితాన్ని అనవసరంగా పాడుచేసుకోవడం నాకు యిష్టంలేదు. వివాహం లేనందువల్ల వచ్చిన లోపం ఏమిటో నాకు కన్పించడంలేదు. కనుక కన్యగానే ఉండి భవ్యనవుతాను" అని జవాబు చెప్పింది. ఆటువంటివాళ్లు కేవలం తమ రూపసౌందర్యమువల్లనే ద్రవ్యం ఆర్జించుకొని జీవిస్తారు గనుక ఆటువంటివాళ్లను మన పెద్దలు రూపాజీవ లన్నారు. మిస్ కల్యాణి (కల్యాణి కన్య) వంటివాళ్లు చాలామంది ఉన్నారు. ఆటువంటి కన్యలు తమ రూపలావణ్యమే ప్రధానంగా చూచుకొని పోషించుకుంటూ ఉంటారు. సంగీత పాఠము తన గాత్రంవల్లనే జీవించనవలెను గనుక తన గాత్రం చెడగొట్టుకుంటే ఆపథ్యాలుచేస్తాడా? వస్తాదులు తమ శరీర బలంవల్లనే వేగ ప్రఖ్యాతి గడించి బ్రతుకవలసినవాళ్లు గనుక, అందుకు హానికలిగే పనులు చేస్తారా? మంగాయకుడు కొత్తచింతకాయపచ్చడి ఎట్లా వర్జిస్తాడో, వస్తాదు ఏకభుక్తము కొత్తిక వక్తాలు, ఏకాదశి ఉపవాసములవీనిని ఎట్లా చెయ్యడో, రూపాజీవ లైన ఫిల్మ్కన్యలు కూడా సర్వసాధారణంగా వివాహం వర్జిస్తారు. కొబట్టి వాళ్లకు శరీర సూపలావణ్యం చాలా ప్రధానమైన విషయం.

కాని, అదేరీతిగా వివాహం చేసుకొన్నటువంటి కన్యలుకూడా తన రూపలావణ్యం చెడకూడదని పట్టుదలతో ఉండడానికి పీలవుతుందా? తన స్వవిషయంలోనే అటువంటి పట్టుదల వాంఛనీయంకాదని అర్థమవుతున్న సందర్భంలో, తాను వరించే భర్తవిషయంలో కూడా రూపలావణ్యాలే ప్రధానమని ఎట్లా ఎంచుకోగలదు? పూర్వకాలంలో ఏమోగాని, ఇప్పుడు పెళ్లిచేసుకొనే అమ్మాయిల్లలు అవివాహితలుగా ఉండడానికి ఇష్టపడరు. ఆ విషయంలో చలివిచేలతోనే ఉంటుంది. భారదాఆస్టు వచ్చినతర్వాతి ఆడపిల్లలు బాగా ఎదిగి లోకజ్ఞానం తెలిసిన తర్వాతనే 16 ఏళ్ళు వచ్చి పెళ్లినతర్వాత ఇష్టమైన సంబంధం స్పష్టంగాచెప్పి చేసుకుంటున్నారు హైస్కూలు తరగతులవరకు చదివిన ఆడపిల్లలు "కన్యావరయతే రూపం" అన్నట్లుగా, సైనికులు, క్రాపులు, మాపులు చూచి మోసపోయి తగిన వరుడూ వీడే నాకు – తలిరుబోడిరో" అని చెలికత్తెలతో చెప్పి ప్రస్తుతం కాలుచేయడం లేదు. వయస్సు వచ్చిన ఆడపిల్ల, చక్కగా చదివి మేధస్సు వికసించిన ఆపిల్ల, తన శ్రేయస్సు చూచుకోకుండా, వర్ధస్సు చూచి మోహించే మిస్సుంబేషిను నమ్మను. మూడు ముళ్ళస్నేహితుప్పీసం అట్లా యెవ్వరూ త్రోసిపుచ్చడం లేదని బల్లగుద్ది చెప్పగలను. వివాహమైతే కాని తన కు అన్న వస్త్రాలకు, అలంకారాలకు, తన పిల్లలను పెంచిపోషించటానికి, తనింతసమర్థురాలినీ, తనింతసంపాదనపరురాడవుతాడనిన్నీ, మనస్సుకు తోచినప్పుడు అటువంటి సంబంధం తనకు మంచిదికాదని ఈడువచ్చిన ఆడపిల్ల గాదించదు. అయితే పూర్వకాలంలో ఉపాధ్యాయవృత్తి అనిరుద్ధుడు స్వప్నంలో కన్పించాడనిన్నీ, ప్రభావతికి ప్రద్యుమ్నుడు కలలో సన్పించాడనిన్నీ, నలుగురూపలేఖలన్నీ దమయంతి హంస ద్వారా విన్నదనిన్నీ అనేక రాజకుమారులూ, నారదులూకూడా జనాజాలాలకి తీసికొనివస్తే సారంగధరుణ్ణి చిత్రాంగి వరించినదనిన్నీ పూర్వగ్రంథాలలో వ్రాసినమాట నిజమే. ఆ రాజకుమారశైలకూడా బాగా నిండు యౌవనం వచ్చినతర్వాత్, బాగా బుద్ధివచ్చినతర్వాతనే, శేవలం ఫోటోలుచూచి, వర్ణనలువిని, కలలోచూచి అందంగల మొగవాళ్లనే ఆసించి భ్రమపుట్టి, పుస్తెకట్టించుకున్నారని వ్రాసినమాట నిజమే. కాని, ఆ కథలన్నీ రాణివాసాలలోకథలు. వాళ్లే భర్తలు కష్టపడి సంపాదించవలసిన అవసరం లేదు. తనభర్త భూభర్తయైనప్పుడు ఇక కన్యకకు కావలసింది స్వరూపమేగాని, సంపాదనాసామర్థ్యం కాదు.

ఇటువంటి కథలన్నీ గ్రంథాలలో చదివి, ఎవరో పూర్వకన్య "కన్యావరయతే రూపం" అని సిద్ధాంతం చేసిఉంటాడు. పూర్వకవులకూ పోనక్కరలేదు. ఈకాలపు భారతీయులకూడా ఈ భావములు అన్నట్లుగా కన్పిస్తోంది అసలైన సౌందర్యపిపాస పాటకపుజనులలో ఉన్నదని వారి వాదన. తూలివాలి కనికొనహోరాత్రాలు కష్టపడినా కశపునిండిన జీవితంగడుపుతూ "కడుపుచల్లే! లేదు బుచ్చాల్డుల్" అని విలపించుచున్న పాటకపు జనానికి సౌందర్యపిపాస, భావకపు కన్నట్లుగా ఉంటుందని భ్రమించడమేగాని, ప్రత్యక్ష ప్రమాణంకాదు. కాని యీభావకపులకంటే ఎక్కువగా స్కూళ్ళలో చదివేస్టూడెంట్సు "కన్యావరయతే రూపం" అనే భ్రమలో పడుతున్నారు. అదుగోసం చాలా శ్రమకూడా పడుతున్నారు. మా ప్రకాశరావుతమ్ముడు నాగభూషణం కాలేజీలో చదువుకుంటున్నాడు. వాడిది బి. యే. క్లాసు. వాడికి ప్రొద్దున లేచిందిమొదలు పాయంత్రం వరకూ ఊపిరిసలపడంలేదు. కాలేజీ చదువుల్లకాకుండా; క్రాపింగు చెదురుతూ ఉండడంవల్ల. నాగభూషణం బాగా ఉంటాడు. పన్నెండు పడుచుకుర్రవాడు. గాత్రంకూడా బాగానుంటుంది. శ్యామరాయకృతులు రావుగాని వెంకిపాటలన్నీ జంకులేకుండా పాడ్తాడు త్రికాలసంధ్యావందనం చేయకపోయినా, యుబ్బాద్దులాక్రాపింగుమాత్రంవాడికాశ్రద్ధగా దువ్వేవాడు. మూడుసార్లునువ్విశ్రద్ధతీరేదికాదు. అద్దం దువ్వేటప్పుడు ఎల్లప్పుడూ బీబులోనే మోజరుగాఉంచి, రవ్వంతే క్రాపింగు చెదిరిట్లుగా అనుమానం కలిగితే చాలు, పైట సరిచివట్లుగా వెంటనే అద్దం దువ్వెన తీసి క్రాపింగు మరమ్మత్తు చేసేవాడు. వాళ్ళ క్లాసులోఉన్న ఆడ స్టూడెంట్సుకూడా అంత శ్రద్ధగా తలనువ్వుకోరు. ప్రొద్దున తొడిగిన పైజమా, మల్లిఖాలదండ వాడినట్లుగా మరునాటికి పనికిరాదనేవాడు. వాడికిఉన్నన్ని కోట్లు అమెరికాలోని కోటీశ్వరులకుకూడా ఉన్నాయో లేవోగాని ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క సూటు చేసేవాడు. సూర్యోదయంకాగానే సూటు వయంకూడా అయ్యేది. క్రొత్తసూటుతో కోటిసూర్య ప్రభలతో హాస్టలు వసారాలో ప్రత్యక్షమయ్యేవాడు. క్లాసులో తానే నవ మన్మథుని లాగున ప్రకాశిస్తూ ఉండాలని వాడికోరిక. ఆ డస్టూడెంట్సులకుప్పండే బల్లలకు చరిగ్గా ఎదురుగా వాడి బల్ల ఉండేది. శంకరమ్మ, పంకజమ్మ ముందు వరుసలో కూర్చునేవారు. సుశీల, సుభద్ర వెనుకవరుసలో కూర్చునేవారు. పంకజమ్మ అంటే సంగమేశ్వరరావుగారి అమ్మాయి. ఆ అమ్మాయి అన్ని క్లాసులలోను ఫస్టుక్లాసులో పాసు అవుతూ వచ్చింది. ఆ అమ్మాయి సమక్షంలో ఫస్టుక్లాసులో పాసుకావడం ఎలాగో తెలియక నాగభూషణం తికమకపడుతూ ఉండేవాడు. "ఆ అబ్బాయి ఫస్టుక్లాసులో పాసుకావడం ఎలాగో నేర్పించండి" అని ఆ అమ్మాయిని అడిగితే ఆ అమ్మాయి సమయములు శిక్షణ యూండి

డాన్‌నదీ ప్రాంతాలలో భయంకర పోరాటాలు

రాస్టోఫుకు దక్షిణంగా నాజీసేనల పురోగమనం

పెట్రోలు రవాణామార్గాలకు అవరోధంవల్ల రష్యాబలము శిథిలం కావచ్చునని భయం

మాస్కో, ఆగస్టు 2:—

నిన్నటిదినం, క్లెట్‌స్కయా, సిల్స్కియాన్‌స్కయా, కుషేవస్కయా, సాలో స్కుప్రాంతాలలో ఉభయపక్షములకును అతిభయంకరమైన పోరాటములు జరిగెనని, ఇతరరంగములలో చెప్పదగిన మార్పు లెవ్వియును లేవనియు, గత అర్ధరాత్రివేళ రష్యను సైనికాధికారులు గావించిన యుద్ధవార్తా ప్రకటనయందు తెలుపబడెను.

సాల్స్కు పట్టణము రాస్టావునకు ఆగ్నేయంగా నూ మైన్లేడూరాన స్టాలిన్‌గ్రాడ్-నవోరోసిస్కు తైలమార్గ ముమీద నున్నది. కుబేషస్కయా పట్టణం బటాయిస్కునకు 40 మైళ్ళ దక్షిణాన-రాస్టావునుండి కాకపస్‌నకు పోయే రైలుమార్గముమీద నున్నది.

రాస్టావ్‌నకు దక్షిణముగను, ఆగ్నేయముగను ఈ విధముగ నింకను జర్మనుసేనలు ముందునకు త్రోసుకొని పోవగల్గుచుండుటచే, రష్యాకు, కాకేసియానుండి వచ్చేటోలు రవాణామార్గములు అస్తవ్యస్తమగుపట్టనియు, చూచువల రష్యాయొక్కబలము చాల శిథిలమై పోవచ్చుననియు, లండనునందలి బ్రిటిషు అధికారులు తలంచుచున్నారు.

మాస్కో, ఆగస్టు 1:—

సార్స్కు ప్రాంతమున జరుగుచున్న పోరాటము చాల తీవ్రముగనున్నది. శత్రువులిచట టాంకుదళములు ముందిడుకొని, రష్యను స్థావరములపై చాలసార్లు దాడులు సాగించిరి. ఈ దాడులలో శత్రుసైనికులు చాల గొప్పనష్టము లను చవిచూచినను శత్రువు లానదిని దాటగలుగలేదు. అందుకొరకుగానుఉభయ పక్షములును, తీవ్రముగ నెలపడి పోరాడుచున్నవి.

మూడు వైపుల పురోగమనం

బటయిస్కు పట్టణమునకు దక్షిణమున, జర్మనులు మూడువైపులనుండి తమ దాడులను సాగించుచున్నారు. వానిలో కొన్ని వైరృతి దిశగా టాగన్‌రాగ్ బింగ్రుతాళ తీరము మీదుగా సాగిపోవుచున్నవి. మరికొన్ని సేనలు దక్షిణముగ యాయాయూనది వైపు పురోగమించుచున్నది. మరికొన్ని రాస్టావ్‌నుండి స్టాలిన్‌గ్రాడునకు పోవు వైలుమార్గమునాక్రమించుకొనుచున్నవి.

నిన్నటివరకున జర్మనులు రష్యనారక్షణ స్థావరములలో చాలభాగములను పట్టుకొనగల్గిరి.

దక్షిణభాగంలో స్థితి

డాన్‌నదికి దక్షిణభాగమున జరుగుచున్న ఘోరసంగ్రామములందు, రష్యనుసేలు చాల ప్రాంతములలో శత్రులను వెనుకకు కొట్టగలిగెను కాని మరికొన్ని ప్రాంతములలో జర్మనులు ఇంకను ముందుకు చొచ్చుకొని పోగావచ్చుచుసేయుచున్నారు.

మలుపునందు యుద్ధం

డాన్ నది మలుపునందు క్లెట్స్కయాకు దగ్గర, సిమ్లియాన్‌స్కాయవద్ద గూడ ఇంకను భీకరమగు సంఘర్షణలు సాగుచున్నవి. రష్యను లీప్రాంత మున క్లెట్స్కాయాకు మధ్యమటిభాగమున శత్రువుల ప్రతిఘటించి శత్రువులను చాలమైళ్లదూరము వెనుకకు కొట్టిరని "రెడ్‌స్టార్" పత్రిక తెలుపుచున్నది. క్లెట్స్కయాకు సైకృతిదిశగా జర్మనులు సాగించుచున్న దాడి, రష్యనుప్రతిఘటనచే, ఏమాత్రము ముందునకుసాగిపోజాలకున్నారనియు, రష్యనులు పదేపదే సాగించుచున్న తిరుగుదాడులు హెచ్చించుచున్నారనియు, ఈ ప్రాంతమునందలి ప్రజాబాహుళ్యము అశేషమారులు ఒకరిచేతినుండి ఇంకొకరికి మారుచున్నవి.

సిమ్లియాన్‌స్కా ప్రాంతమున డాన్‌నదిని దాటుటకు జర్మనులు బ్రహ్మాండమగు సన్నాహములు సాగించుచు అపారమగు నష్టములు పొందుచున్నారు.

వరోనెజ్ రంగము

వరోనెజ్ ప్రాంతమున రష్యనుసేనలు, తాముదివరకుప్రకటించిన స్థావరములను బలపరచుకొనుచున్నారు. నగరమునకు దక్షిణ ప్రాంతమున తిరుగుదాడుల సాగించుటకు ప్రయత్నించిరి. కాని అపారమగునష్టములతో వెనుకకు కొట్టబడిరి. ఒకచోట రష్యనుసేనలు తృటులుముండ్లతీగలతోనిర్మించుకొనియున్న అడ్డంకులవల్లనిటిని భేదించుకొనివెళ్లి శత్రులను నూటుపెట్టిన మందుసుండు గనులనుతీసి తమ సేలకు మార్గమును నిరపాయకర మొనర్చిరి.

నిన్నటిరోజున రష్య సేనలు కొత్తగా మరికొన్ని ప్రదేశములవద్ద డానవ నిదాటి పడమటితీరమునకుజని అచటస్థావరము లను కొల్పుకొనినవి.

వోరొనెజ్ ప్రాయంలో జర్మనుసేలస్థితి చాల ప్రమాదకర మగుచున్నది. రష్యనుసేనలచట శత్రు చక్రిణ్రాకారముల నొకటొకటిగా, ఆక్రమించుకొని శత్రుసైనిక పంక్తులను వెనుకకు నెట్టుచున్నవి.

డానునది మలుపునందు ఉభయపక్షముల మధ్య అతి తీవ్రమగ పోరాటములు జరుగుచున్నవి. ఈ ప్రాంతమున శత్రుల నొక ఉద్ధసైన్యమును ముందుకు రాకుండజేయుటకు, రష్యనులు చాల కొత్తసేనలను సహాయము పంపుచున్నారు. ఈ సేనలు డానునదిని దాటిరాకుండ చేయుటకుగాను విమానదళములనుపి బాంబులవర్షము గురిపించుచున్నారు. ఈ ప్రాంతమున జర్మనులపుడే రష్యనువత్తిడికి లొంగుచున్నారు. జర్మనులు ఫిన్లండునుండి ఫిన్నిషుసేనలనుగూడ తెచ్చుకొని, ఈ రంగమునందు దుపయోగించుచున్నారు. వీనిలో చాలభాగ మిదివరకే హతమైనది.

డాన్‌నది మలుపునందు తూర్పుతీరమున చేరుటకు జర్మనులు బ్రహ్మాండమగ ప్రయత్నములు గావించుచున్నారు. అనేకటాంకు దళములను, పదాతిదళములను దండుపై పుల నుండి పైకొల్పి, రష్యనులను నాకట్టివేయుటకు శత్రులు ప్రయత్నించిరి. కాని రష్యా ఇది వరకే చాల భూమిని, చాల యుద్ధసామగ్రుల సంపదను, చాల పారిశ్రామిక కేంద్రములను కోల్పోయినది. అందుచే ఇకమీదట, వెనుకకు రప్పు విషయములను దలపెట్టక, తుదివరకును శత్రుల నిరోధించవలెనని, రష్యనుసేనలకు ఆజ్ఞాపత్రము లంపబడెను.

రష్యా గ్రామములయందుకూడ "క్లాక్ అక్షరాల" పూర్తిగ అమలు జరుపబడుచున్నది. శత్రు విమానదాడుల సందర్భమున వెలుగు నడిచుకొన పలసినదనియు ప్రతివారికిని నిక్కువముగ సూచనలు చేయబడెను. విమానాయుధాంబుల ప్రమాదమును తప్పించుకొనుటకు, అంబులకును కవచములు సృష్టియి చేయబడుచున్నవి. సంటి పైలులలో జర్మనింజయినను శత్రుల చేతులలో చిక్కకుండ చాలభాగము తొలగింపబడెను మిగిలిన పైలులు రష్యను టాంకులచే ధ్వంసము చెయునట్లబడుచున్నవి. శత్రుసైనిక సమూహము లోగా చొరబడుటకోసమంటి ఆచాలగోపాలము పని పూర్తిచేయుటకు ఉత్సాహముతో పనిచేయుచున్నారు.

సాలమను డీవులలో జపానుసేనలు

ఆస్ట్రేలియను యుద్ధోపద్రవం అధికమగుట

సిడ్నీ, ఆగస్టు 1:—

ఆస్ట్రేలియాకు సమీపమున నున్న సాలమన్ దీవులలో కడపటకీ నుండి జపానీయులు దిగి ఆక్రమించుకొని యున్నసున న్యూకాలిడోనియాకు, ఆస్ట్రేలియాలకు జపానీయుల దాడిభయము విశేషముగా హెచ్చినది.

విమానాశ్రయాల నిర్మాణం

సాలమన్‌దీవులలో గాడాల్‌కానర్ అనుదీవిని బుధవారం పూర్వం నుండి జపానీయులు ఆక్రమించుకొని గ్గర్తించి అధికారప్రకటన చెలుపుచున్నది. జపానీయులు అనేక విమానాశ్రయాలను యిక్కడ కడుపడేగముగా నిర్మించుచున్నారు. సాలమనుదీవులలో విమానాశ్రయాలనిర్మాణానికి అనకూలమగు పీరియిబక్కసే చోటియులను కార్మికుల సహాయ్యముతో యీపని నిర్వహింపబడుచున్నది. జపానీయులు యిటీవల గాడాల్‌కానర్ దీవిని ఆక్రమించుకొనుట, న్యూగినీఅదివులలో కొకోడాను కట్టుకొనుటకు యత్నపడుట, ఉత్తర తూర్పు ఆస్ట్రేలియా కోసాల తీరమున బాంబుచేయుట మున్నగు పనులుచేయుటబట్టి చూడగా జపానీయుల వల్ల ఆస్ట్రేలియాకు కొత్త ఉపద్రవం కలిగే సూచన లున్నవని అనవచ్చును. దండయాత్రకు గడంగే స్టీమర్లకు దగ్గరగా ఆశ్రయాలు, విమానరక్షణబల మవసరమని జపానీయులు యిాకొత్తదీవిలో విమానాశ్రయం నిర్మించుకొంటున్నారు. ఆస్ట్రేలియాకు యీకొత్తభయముగలవార్త తెలిసిన యీవారములోనే ఆస్ట్రేలియామీద యింకొకపూర్వమెన్నగూ జరుగనంతటిధాటితో విమానదాడులు జరిగెను. ఆస్ట్రేలియాలోని నగరాలు, పట్టణాలమీద జపానీయులు యీవారంలో 13 మారులు దాడులు జరిపిరి. డార్విన్‌మీద 9, టౌన్స్‌విల్‌మీద 3 దాడులు పోర్టు మోర్‌లాండుమీద ఒకదాడి జరిగెను.

నుండి సైకొల్పి, రష్యనుసేనలను నాశ్రిక్ చేయుటకు శత్రులు ప్రయత్నించిరి. కాని ఆదాడు లన్నియు తిరుగగొట్టబడెను. క్లెట్‌స్కయా ప్రాంతమున, ఇంతవరకును జర్మన్ లెక్కకు మించి యొరగ నంత తీవ్రమగు ప్రతిఘటన చెనుర్కొనసలసి వచ్చెను. ఇచట 10-15 మైళ్ళ వెడల్పుగల రంగమున రాత్రింబగళ్లు అతిదారుణమగు పోరాటము సాగుచున్నది. ఉభయపక్షములును సైనిక వేగమునందిపోరాటము, ఆశ్రిక్రమించుటల యందలి యుద్ధుల జ్ఞప్తికి వచ్చుచున్నది.

క్లెట్‌స్కయాకు పడమటి ప్రాంతమున జర్మనుసేనలు నిన్న చాలమైళ్లదూరము వెనుకకు కొట్టబడెనని, రెడ్‌స్టార్ విలేఖరి తెలుపుచున్నాడు.

రష్యనులిక వెనుకకు పోరు

డాన్‌నది దిగువప్రాంతములయందు దిపుడు రష్యాయొక్కయే శాక, ప్రపంచము అంతటి యొక్క భవిష్యత్తునకును ప్రధానమగు మహాయుద్ధముజరుగుచున్నది. జర్మనులిసట లేమన గల 40 వేలటాంకులలో మూడవవంతు టాంకు దళములను జర్మనీకి గల అయిదింటిలో రెండు విమానదళములు తిరుగుకూల సైన్యమును సారవంతమగు నీ నదీప్రాంత సీమలయందు నుప్పింపబడుచున్నవి. రష్యనుల చంటభూములను, నూనెగనులను, బొగ్గు గనులను, ఆక్రమించి కొల్ల గొట్టుటకు హిట్లరు చాల త్వరపడుచున్నాడు. ఈ బక్కదెబ్బతో రష్యాయొక్క సైనికశక్తి ఘనాజయాన ఆర్థికసంపదను విపర్యాలింపగలనని హిట్లరు ఉద్దేశము, శత్రుల ప్రయోగములకు ప్రమాదమును, రష్యను అధికారులు ప్రోత్సాహపర్తించక పోలేదు.

యాక్రేన్ ప్రాంతమున రష్యను సేనలు శత్రులచే చుట్టుముట్టబడకుండ, కడుపైపుణ్యముతో సురక్షితముగ వెనుకకు ఉపసంహరింపబడెను. శత్రులకు మార్గము విశేషమగు నష్టమును గల్గించిరి. కాని రష్యా ఇది వరకే చాల భూమిని, చాల ముఖ్యపదార్థముల సంపదను, చాల పారిశ్రామిక కేంద్రములను కోల్పోయినది. అందుచే ఇకమీదట, వెనుకకు రప్పు విషయములలో చాలజాగ్రత్తగా నుండవచ్చు. ఉభయపక్షములును సైనిక వేగమునందిపోరాటము, ఆక్రమించుకొనుటయందలి యుద్ధుల జ్ఞప్తికి వచ్చుచున్నది.

మహత్ముని హరిజన వ్యాసం

(1-వ పేజీ తరువాయి)

ఉంటుంది. భూగతబేకాకి స్వాతంత్ర్యం వచ్చే దాన్ని లేకుండచేయ్యు. ఇంతే సులభం గా, సహజంగా, చిత్తశుద్ధితో చేసిన ప్రకటనను నమ్మకుండటే మహాపస్తు రానిమ్మని యనుకొనవచ్చు.

వివరణకుల హాజరు

నివర్మనులు "బ్రిటిషు పాలకులను పొమ్మనండి నాకేవాడయెవరికి దేశాన్ని ఒప్పజెప్పమనుకుంటారు" అని అముసుచున్నారు. అది నిజం అడగవలసిన ప్రశ్నే. అంతకు కాంగ్రెసు అధ్యక్షుడుకూడా అబుల్‌కలాం ఆజాదు చెప్పిన జవాబు చూడండి: "కాంగ్రెసు యెప్పటికిన్ను ప్రధానముగా ప్రజాస్వామ్యాన్ని గ్రామములయందు సానుభూతితో ఉన్నది. రెండో బిటనుకూడాని, యుద్ధ ప్రయత్నాలకు యేమాత్రం ఆందరకలుగజేయరాదనే ఉద్దేశంతో దీనిప్పుడున్న తేరు. మాడోవిషయం జపానుదాడిని ప్రతిఘటిస్తున్నది కాంగ్రెసు తనకుయాత్రమే అధికారం కావలెనని కోరుకోలేదు. అందరికి కావలెనంటున్నది. కాంగ్రెసును అధికారమిచ్చేటట్లయితే యితరపక్షాలవారు గూడ తనతో జేరవచ్చింది గా ప్రోత్సహించెదరు." నిజమయిన స్వాతంత్ర్యాన్ని యిస్తే బ్రిటను ఆ అధికారాన్ని ముస్లింలీగునుగాని, హిందూమహాసభనుగాని ఒప్పజెప్పినా అభ్యంతరంచేసి కాంగ్రెసు అభ్యర్థుడు స్పష్టంచేసెను. అయితే ఆసక్తము యితరపక్షముల సహకారమును పొందవలెను. ఏ పక్షముగాని ఒక్కటే యితర పక్షాల సహకారంలేకే సరిగా పనిచేయజాలదు."

అంచుచేత యెటువంటి ఆభ్యంతరం లేకుండా సంపూర్ణంగా అధికారాన్ని యిచ్చివేయటమే ముఖ్యంగా జర్గనలసినవని. అయితే యుద్ధసమయంలో జపానువారుగాని, ఎక్సిసు జ్యాక్షులుగాని యీదేశంమీదికి రాకుండా మిత్రమండలిసేనలు యీదేశంనుంచి యుద్ధసన్నాహములు జేయవచ్చును. కాంగ్రెసులు భారతదేశవ్యవహారాలలో యేమాత్రం ఉపక్రమం కలుగజేసుకోరాదు. బ్రిటనుకు యెటువంటి స్వాతంత్ర్యం ఉందో అటువంటిదే ఉండవలెను.

నివిధవక్షసహకారం

ఎవరుగాని యీ నిర్ణయం గా కోరినందుకు మూపించవలసిం చేమిన్నీదు. ఏ పైపక్షంగాని, అన్ని పక్షాలు కలిసి నిభారతదేశములో ప్రభుత్వాధికారాన్ని వహించినపుడు ఆ అధికారం నిలచియుండుటకు యితరపక్షముల తోడ్పాటు అవసరం. కూపక్షాలుగాని పరస్పర సహకారంతో పనిచేయవలెనంటే వారిలోవారు పరస్పరము అన్యోన్యంగా ఉండటం యెట్లాగో కనుక్కోలేక యితరులెవరో చెబితేనాకు తోడ్పడవలెనన్నభావం ఉంటే యెప్పటికిన్ను కలియదు. ఇప్పుడు బైప్రాయి కాన్సిలులోఉన్న భారతీయులు తమస్థావ బలమునకు ఒకరిపై నొకరాధారపడుకుంటే బైప్రాయిగారిపై నాధారపడి ఉన్నారు. ప్రజాప్రాతినిధ్యం గల పక్షములు చిన్న పైనను, పెద్దపైనను అన్యోన్య సహకారం లేనిచే యెటుల పనిచేయగలవు? స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెసైనను, చిన్నపక్షము లెవుక్కు సహకారం లేకున్నబక్కచిక్కపైనను రంజకముగా పనిచేయజాలదు. ఎందుచేత నంటే స్వతంత్ర భారతదేశంలో కొంతకాలంవర్తించినా యెంతబలంగల పక్షమైనను సైనికబల ప్రాధాన్యాపాంమీద ఆధారపడి ఉండదు ఇప్పటికన్ను పోలీసుదశకు జాతీయ ప్రభుత్వం చెప్పిన ప్రకారం నడచుకోకపోయినట్లయితే ప్రారంభంలో క్రొత్తగా పోలీసుబలాన్ని నియమించెదరు. అయినా స్వతంత్ర భారతదేశం మిత్రమండలి వీయుద్ధంలో అమోఘమైన బలము వీయగలదు. చేయగలపనులు అనేకవిధాల ఉంటుంది. జపాను వారి బెదిరింపులకి వశ్యే స్వాగత మిద్దామనే ఉద్దేశం లేదు. కాని వారిని ఎదుర్కొనుటకు మిత్రమండలి సేనలు సిద్ధంగా ఉండవచ్చు. ఎట్టిపరిస్థితులలోనైనను దేశరక్షణానికి అవసరమైనా, కాకపోయినా నా మిత్రమండలిసేనలు యీదేశంలో నిలబియుండును.

అవిశ్వాసానికి చావు

కాంగ్రెసు వంగిలింలో గల అంతరాభిప్రాయాన్ని మిత్రమండలివారుగాని, వారి పక్షమున వార్తాపత్రికలుగాని గ్రహించకపోయినయెడల, బాలివిగం గా బ్రిటిషు పెద్దలనుకొట్టవలెనన్న ఉద్దేశంతో లేకగా పట్టుదలవల్లో నీరంగా ప్రభుత్వపు ప్రారంభంలోగాని, ముఖ్యంగా యుద్ధసమయంలోగాని, ముఖ్యంగా యుద్ధసమయంలో కాంగ్రెసు సహకారం లేకుండా చేయరాదు. ఎందుకనగా కాంగ్రెసు భారతదేశ ప్రజాభిప్రాయములను శుమించి చెపులసి వుంటుంది. ప్రభుత్వంలో భారతీయుల అసహకారాలు పట్టుపట్టం కలకపోయినని తెలుసుకోవాలి.

మదరాసు రేడియో

సోమవారం, ఆగస్టు 3

(211; 41.27; 60.98 మీటర్లు)

వార్తలు:—తెలుగులో వార్తలు, ఉద 7-30 గం. మధ్యా. 2-5 గం; సాయం 6-25 గం. రాత్రి 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు, ఉద 8-0 గం.మధ్యా. 1-30 గం. సాయం. 6-0 గం; రాత్రి 9-20 గం. బదులుబాజీ. సాయం. 6-10గం. హిందీవార్తలు, సాయం. 6-15 గం. స్థానిక వార్తలు ప్రకటనలు. రాత్రి 9-15 గం. ఐ. ఐ. సి. వార్తలు, కార్యక్రమం రాత్రి 9-30 గం. నుండి 10-0 గం.

ప్రసంగాలు:—హైకోర్టుజ్జీల ప్రసారం. మధ్యా. 2-10 గం యుద్ధానికి భారతదేశపు పంట్టలు మనవ్యబాంధవులకు తెలుపుప్రసంగం రాత్రి 7-15 గం. చెన్న రాజధానిలో యుద్ధ పరిస్థితి వ్యాయస్థాపకులు ప్రసంగం. రాత్రి 9-0 గం. గ్రామీయులకై ప్రసారం(తెలుగు) సాయం. 6-25 గం.

సంగీతం:—కే. గంగాధరపిళ్లై (గాత్రం) ఉద 8-10 గం. మధ్యా 1-0 గం. కే జానకి (గాత్రం) మధ్యా 1-35 గం. సాయం. 6-45 గం. యస్. కేశవయ్య (గాత్రం) సాయం. 5-0 గం. రాత్రి 9-30 గం. సుబ్బారావ్ మెండోలిన్ (సిలుగు) సాయం. 5-45 గం. రాత్రి 7-30 గం. తిరుచినాపల్లిలో వలె. కే సాంబశివయ్యరు (వీణ) రాత్రి 7-45 గం. నుండి 9-0 గం.

రికార్డులు:—ఉద 7-0 గం; 7-50 గం; 8-40 గం; మధ్యా 2-30 గం. సాయం. 4-30 గం; 6-20 గం.

SAKTI OUSHADHALAYA—DACCA

ఆధ్వర్యంలో మధురబాబూగారి

శక్తి ఔషధాలయ—డక్కా

ముద్దమైన ఆయుర్వేది ఔషధములకు నమ్మకమైన ప్రధాన ఔషధశాల

హోడ్డాఫీస్ శాఖ (బెంగాల్)

మా యుండులను వాడి వాటియొక్క సౌందర్యము తెలికొనుడు

సంబాద్యంష్మ: [illegible] యిచ్చును [illegible] ధర్మి చుక్క కర్పూరములను [illegible] శీసా గం 1-0-6

ఆశోకారిష్ట: స్త్రీలకు శ్రేష్టమైనఔషధము. ఋతుకాలమున పరిచయంచేసి నొప్పిని తగ్గించును. గొడ్రాలితనమును పోగొట్టును. సీసా గం 1-0 6

వ్యవనప్రాశ: బలహీనతను, వృద్ధాప్యమును పోగొట్టి [illegible] బలహీనులకు శ్రేష్టమైన ఔషధము.

కేసు (64 తులములు) రు 4-2-0

మకరధ్వజ: మంచి జీవితానందులతో వాడిన అన్ని [illegible] గుణములను పూర్తిగా [illegible] రు 5 8 0

సర్వగుణ బాలిజారిత మకరధ్వజ: [illegible] కన్ని బలమైనది మంచి [illegible] రు 11-0-0

సిద్ధ మకరధ్వజ: బలవర్ధకౌషధము— ఏ [illegible] బల కల్గిన బలహీనతనైనను దీర్ఘ వ్యాధులను, వాడి బలక్షయము, నపుంసకత్వమును పొందినవని పోగొట్టును తులము 1-టికి రు 27-8 0

వసంత కుసుమాకర రసము: శుక్ర, మూత్రవ్యాధులను మరియు అతిమూత్ర వ్యాధులను పోగొట్టును— రమ్ముగా చక్కెర మిగ్గించును 7 మా తికి రు 4 2 0

ఆంధ్రదేశమంతటను స్టాకిస్టులు కలరు.

మేనేజింగ్ ప్రొప్రైటరు:—మధుర మోహన్ మనోపాధ్యాయ ఎ.ఐ.ఐ.ఎ

ప్రొప్రైటర్లు:—మధుర మోహన్, లాల్ మోహన్, ఫణీంద్ర మోహన్ ముఖోపాధ్యాయ

చక్రవర్తి

బ్రాంచీలు కావలెను

ఇండియా బర్మా అంతటను

మద్రాసు బ్రాంచి 167, బ్రాడ్వే, జి. టి. మద్రాసు

నశించిన వైభవమును భారతావనియందు తిరిగి ప్రతిష్ఠించిన శాస్త్రజ్ఞుడు

ఆయుర్వేదము—శాస్త్రీయమైనవైజ్ఞానిక ప్రపంచములో, భారతదేశము సాధించిన గొప్ప వైభవము చరిత్రలోని దరిద్రనములో ఇతరసంపదలతోపాటు కొంతకాలము రూపులేకుండ మాసిపోయినది.

ఆయుర్వేదముయొక్క ప్రాశస్త్యమును తిరిగి ప్రతిష్ఠించిన విఖ్యాతి డాక్టర్ జోగేస్ చంద్రఘోష్‌గారికి చెల్లును. అని 30 సంవత్సరాలనిరంతర కృషిఫలితముగా ఆయుర్వేదము ఇండియాలోను, విదేశములలోను లక్షలాది ప్రజలనాకర్షించెను.

డాక్టర్ ఘోష్‌గారి యాజమాన్యమున "సాధన" అన్నివిధములగు శ్రేష్ఠమయిన, ఆయుర్వేదౌషధములను తయారుచేయుచున్నది. ప్రశస్తమైన దినుసులు మాత్రమే వాడబడి శాస్త్రయుక్తముగా ఔషధములు తయారుచేయబడును.

డాక్టర్ ఘోషుగారు దయార్ద్రహృదయము డగుటచేత, యీ కష్టసమయములలో సైన్యము ప్రజల సౌకర్యార్థమై తమ ఔషధము లింకను యుద్ధముకు పూర్వపు ధరలకే అమ్ముచుండిరి. 'సాధన' బ్రాంచీలలో ఉచిత వైద్యచికిత్స చేయుదురు.

సాధన ఔషధాలయ

డక్కా - ఇండియాలోను, విదేశములలోను బ్రాంచీలు, యేజన్సీలు కలవు.

శుద్ధమయిన అసలు ఆయుర్వేదౌషధములు తయారుచేయువారు.

అధ్యక్షుడు—డాక్టర్ జోగేస్ చంద్రఘోషు, యం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, యఫ్. సి. యస్. (లండన్), ఎం. సి. యస్. (అమెరికా), లోగడ భాగల్‌పూరు కళాశాల రసాయన శాస్త్రోపాధ్యాయులు.

SA-59

Godrej గోద్రెజ్

No.1 · No.2 నెం.1 · నెం.2

ఎట్టిటను యెన్నడును తయారు చేయని శ్రేష్ఠమైన వనస్పతి సంబంధము టాయిలెట్ సబ్బులు. అవి సౌందర్యమును నిచ్చునవియే గాక క్రిమిసంహారి (సహజమునకావినీటిపన్నెకలది) నలవచేయు శ్రేష్ఠమైన వనస్పతి నూనెలు, వస్తువులు వాడబడినవి

గోద్రెజ్ సోప్స్ లిమిటెడ్.

బొంబాయి-బ్రాంచి (3, థామస్ వీధి)

బ్రాంచీలు:— 17-A, బ్రాడ్వే, మద్రాసు. లక్కర్ మహాల్, హైదరాబాదు

ఆంధ్రా, దత్తమండలములకు, హైదరాబాద్ రాష్ట్రములకు సోల్ ఏజంట్లు: శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్, కోవెల్లె, (గుంటూరు జిల్లా). సబ్ ఏజంట్లు: వి శారద స్టోర్స్, 1408, కింగ్స్‌వే, నిజాంబాదు, దక్కన్.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.